

ముగిసిన ఓపెన్ హౌస్

భవానీపురం, అక్టోబరు 27(ఆంధ్రజ్యోతి) : పోలీసు అమరవీరుల సంసర్మణ వారోత్సవాల్లో భాగంగా నిర్వహించిన ఓపెన్ హౌస్ కార్యక్రమం ఆదివారంతో ముగిసింది. విజయవాడ ఎంజీరోడ్డులోని ఏఆర్ గ్రౌండ్స్‌లో ఆక్టోపస్, ట్రాఫిక్, ఎస్‌బీఆర్ఎఫ్, ఎన్డీఆర్ఎఫ్, సైబర్ క్రైమ్, సీఎస్‌డబ్ల్యూ విభాగాలకు చెందిన అధికారులు ఆయా విభాగాల వారీగా ప్రదర్శన ఏర్పాటు చేశారు. విజయవాడ నలుమూలలు నుంచి వివిధ విద్యాసంస్థల విద్యార్థులు తరలివచ్చి సందర్శించారు. మొత్తం ప్రదర్శనల్లో ఆక్టోపస్ హైలెట్‌గా నిలిచింది.



క్లూస్ డాగ్స్

- కేసుల విచారణలో కీలకపాత్ర
- ఆధారాల సేకరణలో అద్భుత ప్రతిభ
- ఎన్టీఆర్ పోలీస్ కమిషనరేట్లోని సిటీ సెక్యూరిటీ వింగ్‌లో 11 జాగిలాలు
- కొద్దినెలల కిందట రిటైరైన రెండు డాగ్స్

కీలకమైన కేసుల విచారణలో సిటీ సెక్యూరిటీ వింగ్(సీఎస్‌డబ్ల్యూ)లోని డాగ్ స్క్వాడ్ అద్భుతమైన ప్రతిభను కనబరుస్తోంది. మాదకద్రవ్యాలు, గంజాయి వంటి మత్తు పదార్థాలను ఇట్టే పసిగట్టేస్తోంది. పోలీసులకు సవాల్‌గా మారిన కేసుల్లో సైతం ఆధారాలను చూపిస్తోంది. కేసుల విచారణను సులభతరం చేస్తోంది. శాంతిభద్రతల పరిరక్షణలో కీలకపాత్ర పోషించే డాగ్ స్క్వాడ్ ఎన్టీఆర్ పోలీస్ కమిషనరేట్లో ఉన్న సిటీ సెక్యూరిటీ వింగ్ ఆధీనంలో ఉంది. ఇందులో మొత్తం 11 జాగిలాలు ఉండగా, వాటిలో రెండు పదేళ్ల దాటడంతో రిటైరయ్యాయి. ప్రస్తుతం తొమ్మిది జాగిలాలు స్క్వాడ్‌లో పని చేస్తుండగా, బాంబు డిస్పోజల్‌కు ఏడు, నేరాల్లో నిందితులను ట్రాక్ చేయడానికి ఒకటి ఉండగా, మరొకటి నార్కోటిక్స్‌పై పని చేస్తోంది. వీటిపై ప్రత్యేక కథనం. 10లో

కృష్ణమ్మ ఒడిలో సీ ప్లేన్



మాల్దీవుల్లో కనిపించే సీ ప్లేన్స్ ఇక విజయవాడలోనూ సందడి చేయనున్నాయి. బెజవాడ నుంచి శ్రీశైలానికి తొలి దశలో సర్వీసులను నడపనున్నాయి. ప్రతిష్ఠాత్మకమైన ఈ ప్రాజెక్టును సీఎం చంద్రబాబు నవంబరు 9న ప్రారంభించనున్నారు. ప్రజల ఆదరణకు అనుగుణంగా భవిష్యత్తులో మరిన్ని రూట్లకు ఈ సర్వీసులను విస్తరించనున్నారు.

తొలి దశలో బెజవాడ-శ్రీశైలానికి సర్వీసు

- ప్రకాశం బ్యారేజీ ప్రాంతంలో వాటర్ డ్రోమ్ ఏర్పాటు
- డిసెంబరు 9న శ్రీశైలంలో ప్రారంభించనున్న సీఎం
- విజయవాడ నుంచి శ్రీశైలం వరకు తొలి దశలో సర్వీసులు

క్రమేణా మిగిలిన రూట్లకు కూడా విస్తరణ

(ఆంధ్రజ్యోతి, విజయవాడ) : నీటిలో తేలియాడుతూ ఆకాశవీధిలో విహరించే సీ ప్లేన్ సర్వీసులు విజయవాడ వాసులకు త్వరలో అందుబాటులోకి రానున్నాయి. కృష్ణానదిలో చక్కర్లు కొట్టనున్నాయి. స్థానికులకు మెరుగైన సేవలు అందించనున్నాయి. ప్రతిష్ఠాత్మకమైన సీ ప్లేన్ ప్రాజెక్టుకు డిసెంబరు 9న సీఎం చంద్రబాబు శ్రీకారం చుట్టనున్నారు. విజయవాడ నుంచి శ్రీశైలం వరకు తొలి దశలో సీ ప్లేన్ సర్వీసును ప్రారంభించనున్నారు. డిమాండ్‌ను బట్టి ఈ సర్వీసులను మరిన్ని పెంచుతారు. ఇతర ప్రాంతాలకు కూడా క్రమేణా సీ ప్లేన్ సర్వీసులను విస్తరిం చేందుకు చర్యలు చేపట్టనున్నారు.

దుర్గాఘాట్‌లో వాటర్ ఏరోడ్రమ్

ఈ ప్రాజెక్టులో భాగంగా ప్రకాశం బ్యారేజీ దగ్గర వాటర్ ఏరోడ్రమ్ ఏర్పాటు చేయనున్నారు. సీ ప్లేన్ వాటర్ వే కూడా ఏర్పాటు చేస్తారు. వాటర్ ఏరో డ్రమ్ ఏర్పాటుకు ఇప్పటికే సివిల్ ఏవియేషన్ అధికారులు స్థల పరిశీలన చేశారు. శ్రీదుర్గామల్లేశ్వరస్వామివార్ల దేవస్థానం దిగువున దుర్గాఘాట్ సమీపంలో వాటర్‌డ్రోమ్ ఏర్పాటుకు చర్యలు తీసుకోనున్నారు. సీ ప్లేన్ రాకపోకలకు వాటర్‌డ్రోమ్ ఎంతో కీలకంగా మారనుంది. విమానాశ్రయాలలో ఏరోడ్రమ్ ఎంత కీలకంగా ఉంటుందో.. వాటర్ డ్రోమ్ కూడా అంతే కీలకంగా పనిచేస్తుంది. వాటర్ డ్రోమ్ ద్వారానే సీ ప్లేన్‌ను నిర్వహించటం సాధ్యమవుతుంది. మిగతా 8లో..

జెట్టీ మీద సీ ప్లేన్ ల్యాండ్

సీ ప్లేన్ ల్యాండింగ్ కోసం ఒక వాటర్ వే ఏర్పాటు చేస్తారు. వాటర్‌వే మాత్రమే కాకుండా.. కృష్ణానదిలో ఎక్కడైనా సీ ప్లేన్ ల్యాండ్ అవగలదు. ప్రయాణికులు ఎక్కటానికి వీలుగా వాటర్‌వే ఏర్పాటు చేస్తున్నారు. వాటర్ వే కోసం దుర్భేధ్యమైన జెట్టీలను ఏర్పాటు చేస్తారు. ఈ జెట్టీ మీద సీ ప్లేన్ ల్యాండ్ అవుతుంది. ప్రయాణికులు బోటులో ఈ జెట్టీ దగ్గరకు వచ్చి సీ ప్లేన్ ఎక్కాల్సి ఉంటుంది. విజయవాడ నుంచి బయలుదేరిన సీ ప్లేన్ నేరుగా శ్రీశైలంలో పాతళగంగ దగ్గర కృష్ణానది మీద ల్యాండ్ అవుతుంది. అతి తక్కువ ఖర్చుతో ఒకే రోజు రాష్ట్రంలోని రెండు ప్రముఖ పుణ్యక్షేత్రాలను దర్శించుకోవచ్చు. సీ ప్లేన్ సర్వీసులను ఏ సంస్థ ద్వారా నడుపుతారన్నదానిపై ఇంకా స్పష్టత రావాల్సి ఉంది. మన దగ్గర స్పైస్ జెట్ సంస్థ సీ ప్లేన్‌లను నడుపుతోంది. ఈ సంస్థ ద్వారా విమాన సర్వీసును నడిపే అవకాశాలు కనిపిస్తున్నాయి.

ఇదేం పంచాయితీ

జిల్లాలో గ్రామ పంచాయతీ కార్యదర్శుల వ్యవహార శైలి అనేక విమర్శలకు తావిస్తోంది. బదిలీపై వెళ్లిన పలువురు కార్యదర్శులు నెల రోజులు గడుస్తున్నా రికార్డులు అప్పగించక పోవడంతో కొత్తగా వచ్చిన కార్యదర్శులు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. ఎంబుక్, క్యాష్‌బుక్, పన్ను వసూలు బుక్ ఇలా ఏమీ లేకుండా పాలన ఎలా చేస్తామని ప్రశ్నిస్తున్నారు. ఇదేం 'పంచాయితీ' అంటూ తలలు పట్టుకుంటున్నారు. ఈ క్రమంలో కార్యదర్శుల తీరుపై గ్రామ సర్పంచ్‌లు కలెక్టర్‌కు ఫిర్యాదు చేస్తున్నారు.



రికార్డులు అప్పగించకుండా బదిలీపై వెళ్లిన గ్రామ కార్యదర్శులు

- ఎంబుక్, క్యాష్‌బుక్, పన్ను వసూలు బుక్ లేక కొత్త కార్యదర్శుల అవస్థలు
- చార్జ్ అప్పగింతలో జాప్యంపై తీవ్ర విమర్శలు
- పలువురిపై జిల్లా కలెక్టర్‌కు మీ కోసంలో ఫిర్యాదులు

ఆంధ్రజ్యోతి-మచిలీపట్నం : జిల్లాలోని గ్రామ పంచాయతీలకు కొత్త కష్టాలు వచ్చిపడ్డాయి. గత ప్రభుత్వంలో పంచాయతీలకు కేంద్ర ప్రభుత్వం విడుదల చేసిన నిధులను గుట్టు చప్పుడుకాకుండా మళ్లించేసే వారు. దీంతో పంచాయతీలు ఆర్థికంగా కొంతమేర కుంగిపోయాయి. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత పంచాయతీలను బలోపేతం చేసేందుకు కృషి జరుగుతోంది. ఉపాధి హామీ పథకం నిధులు రూ.168 కోట్లతో జిల్లాలోని అన్ని గ్రామ పంచాయతీలలో సిమెంటు రోడ్ల నిర్మాణాలు, ఇతరత్రా పనులకు ఇటీవల శ్రీకారం చుట్టారు. దీంతో పంచాయతీల్లో కొంతమేర పనులు జరుగుతున్నాయి. అయితే ఉద్యోగుల బదిలీలు గత నెల 22 నాటికి పూర్తవగా జిల్లాలో పనిచేస్తున్న పంచాయతీ కార్యదర్శులు బదిలీ అయ్యారు. బదిలీపై వెళ్లి నెలరోజులకుపైనే అవుతున్నా పంచాయతీ రికార్డులను మాత్రం అప్పగించకుండా జాప్యం చేస్తున్నారు. వైసీపీ సానుభూతిపరులు సర్పంచ్‌లుగా ఉన్న పంచాయతీల్లో కొత్తగా వచ్చిన పంచాయతీ కార్యదర్శులకు రికార్డులు అప్పగించకుండా తెరవెనుక కథ నడుపుతున్నారనే ఆరోపణలు కూడా ఉన్నాయి.

రికార్డులు అప్పగించకపోవడంతో

జిల్లాలో 474 గ్రామ పంచాయతీలు ఉన్నాయి. గత నెలలో జరిగిన సాధారణ బదిలీల్లో గ్రేడ్ 1,2 కేడర్ పంచాయతీ కార్యదర్శులు 30 మంది, గ్రేడ్-5, 6 కార్యదర్శులు 190 మంది బదిలీ అయ్యారు. అంతర్ జిల్లాలకు మరో 20 మంది బదిలీపై వెళ్లారు. ఒక్కోపంచాయతీ కార్యదర్శి ఒకచోట రెగ్యులర్ పోస్టు కాగా, కనీసంగా రెండు పంచాయతీలకు ఇన్‌చార్జిగా పనిచేస్తున్నారు. బదిలీపై వెళ్లిన కార్యదర్శులు రికార్డులు అప్పగించకపోవడంతో పంచాయతీలలో పరిపాలన ముందుకు సాగడంలేదు. పంచాయతీలలో కీలకమైన క్యాష్ బుక్, పనులు చేస్తే వాటికి అంచనాలకు సంబంధించిన ఎంబుక్‌లను నూతనంగా వచ్చిన వారికి, బదిలీపై వెళ్లిన కార్యదర్శులు అప్పగించాలి. కానీ రికార్డులు అప్పగించపోవడంతో నూతనంగా బాధ్యతలు చేపట్టినవారు ఏం చేయాలో పాలుపోక మిన్నకుండిపోవాల్సిన పరిస్థితి నెలకొంది. పూర్తిస్థాయిలో రికార్డులు అప్పగిస్తేనే సిబ్బంది జీతభత్యాలు, ఇతరత్రా బిల్లులను పెట్టుకునేందుకు, పరిపాలనాపరమైన అంశాలపై తగు నిర్ణయాలు తీసుకుని పాలనను గాడిలో పెట్టేందుకు అవకాశం ఉంటుంది.

ఇంటి పన్నుల వసూలుపైనా ప్రభావం

జిల్లాలోని అన్ని పంచాయతీల్లో నవంబరు నుంచి మార్చి వరకు ఇంటిపన్నులు వసూలుచేసే కీలక సమయం. గతేడాది ఎంతమేర ఇంటిపన్నులు వసూలు చేశారో లెక్కలు చూసి, గతేడాది కన్నా ఐదు శాతం మేర ఇంటిపన్నులు పెంచి వసూలు చేయాలి. గతేడాది ఇంటిపన్నులు కట్టని వారి నుంచి బకాయిలు కూడా వసూలు చేయాల్సి ఉంది. ఇందుకు సంబంధించిన రికార్డులను బదిలీపై వెళ్లిన పంచాయతీ కార్యదర్శులు అప్పగించాల్సి ఉన్నా, ఈ రికార్డులను తమ వద్దనే ఉంచుకోవడం గమనార్హం. వచ్చే నెల నుంచి ఇంటి పన్నులు సకాలంలో వసూలు చేయకుంటే ఉన్నతాధికారుల నుంచి తమపై ఒత్తిడి పెరుగుతుందని పంచాయతీ కార్యదర్శులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

పలువురు కార్యదర్శులపై ఫిర్యాదులు

మచిలీపట్నం మండలంలో పెదపట్నం, వాడపాలెం, కొత్తపల్లె మిగతా 8లో..

అవుట్ ఫాల్ స్లూయిస్‌లకు మోక్షం



నాగాయలంక మండలంలో గేట్లు విరిగిపోవటంతో డ్రెయిన్‌లోకి చొచ్చుకొస్తున్న సముద్రపు నీరు

దివిసీమలో శిథిలావస్థకు చేరిన అవుట్ ఫాల్ స్లూయిస్‌ల ఆధునికీకరణ ఫైల్ ఎట్టకేలకు కదిలింది. రూ.38.75 కోట్లతో పంపిన ప్రతిపాదనల నేపథ్యంలో క్షేత్రస్థాయి పరిశీలనకు సెంట్రల్ డిజైన్స్ ఇంజనీరింగ్ బృందం నియోజకవర్గానికి సోమవారం రానుంది. అవుట్ ఫాల్ స్లూయిస్‌ల అభివృద్ధితో రైతుల పంట పొలాల ముంపు సమస్యకు పరిష్కారం లభించనుంది.

- తరచూ ముంపునకు గురవుతున్న పంట పొలాలు
- రైతుల ఇబ్బందులను వెలుగులోకి తెచ్చిన 'ఆంధ్రజ్యోతి'
- రూ.38.75 కోట్లతో ఆధునికీకరణకు ప్రతిపాదనలు
- నేడు పరిశీలించనున్న ఇంజనీరింగ్ బృందం

అవనిగడ్డ, అక్టోబరు 27 (ఆంధ్రజ్యోతి) : శిథిలావస్థకు చేరిన అవుట్ ఫాల్ స్లూయిస్ కారణంగా సముద్రపు నీరు ఎగదట్టి ఏ కొద్దిపాటి వర్షం పడినా పొలాల్లోని నీరు బయటకు పోక ఏటా రైతులు ఎదుర్కొంటున్న ముంపు సమస్య పరిష్కారానికి సంబంధించిన ఫైల్ ఎట్టకేలకు ముందుకు కదిలింది. నాగాయలంక, కోడూరు మండలాల్లో ప్రధానమైన ఉప్పు కాలువ మంగలేరు, రత్నకోడు, ఇరాలి, కోడూరు మైనర్ డ్రెయిన్, పిట్టలంక మైనర్ డ్రెయిన్, మేకల కాలువ డ్రెయిన్లపై 1970వ దశకంలో ఏర్పాటు చేసిన అవుట్ ఫాల్ స్లూయిస్‌లు అన్ని దాదాపుగా శిథిలావస్థకు చేరాయి. గేట్లు పాడైపోవటంతో సముద్రపు నీరు మురుగు కాలువ ద్వారా ముందుకు చొచ్చుకు వచ్చింది. దీనికి తోడు ఏ కొద్దిపాటి వర్షం పడినా పొలాల నుంచి నీరు బయటకు పోయేందుకు ఈ అవుట్‌ఫాల్ స్లూయిస్ మార్గం కావటంతో నీటి పారుదల నిలిచిపోయి పంట పొలాలు ముంపునకు గురికావటం పరిపాటిగా మారింది. కోడూరు మండలంలోని రామకృష్ణపురం, నాగాయలంక మండలం నాలి ప్రాంతంలో దాదాపు ఐదు వేల ఎకరాల్లో కనీసం ఒక్క పంట కూడా తీయలేని పరిస్థితికి శిథిలావస్థకు చేరిన అవుట్ ఫాల్ స్లూయిస్‌లే ప్రధాన కారణమని రైతులు ఆరోపిస్తున్నారు.

పోరాటాలతో కదిలిన యంత్రాంగం

అవుట్‌ఫాల్ స్లూయిస్‌ల సమస్యపై వైసీపీ ప్రభుత్వం ఎలాంటి చర్యలు చేపట్టకపోవటంతో టీడీపీ ఆధ్వర్యంలో పలుమార్లు రైతులు పోరుబాట పట్టారు. గత సంవత్సరం ఆగస్టులో కరకట్టల దుస్థితిపై మహాపాదయాత్ర చేపట్టిన సమయంలో ప్రస్తుత ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ అవుట్ ఫాల్ స్లూయిస్‌ల సమస్యను స్వయంగా పరిశీలించి వెంటనే సమస్యను పరిష్కరించాలని జిల్లా ఉన్నతాధికారులకు నివేదించారు. రాష్ట్రంలో కొత్తగా మిగతా 8లో..



ఇంద్రకీలాద్రిపై భక్తుల రద్దీ 10లో

విజయవాడ టు విశాఖ విమానయానం

- రెండు నగరాల మధ్య షటిల్ సర్వీసులు ప్రారంభం
- వీటిలో ఇండిగో- 2, ఎయిర్ ఇండియా ఎక్స్‌ప్రెస్ - 1
- చార్జీలు తగ్గించాలంటున్న ప్రయాణికులు

(ఆంధ్రజ్యోతి, విజయవాడ) : విజయవాడ, విశాఖపట్నం మధ్య షటిల్ విమాన సర్వీస ులు ఆదివారం నుంచి అందుబాటులోకి వచ్చా యి. ఇండిగో ఎయిర్‌లైన్స్‌కు చెందిన రెండు విమానాలు, ఎయిర్ ఇండియా ఎక్స్‌ప్రెస్‌కు చెందిన ఒక విమాన సర్వీసు నడుస్తోంది. ఇప్పటి వరకు విజయవాడ, విశాఖ మధ్య ఎయిర్ కనెక్టివిటీ పెద్దగా లేదు. దీంతో ఈ రెండు ప్రాంతాల మధ్య రాకపోకలన్నీ కూడా ఎక్కువగా రైళ్ల ద్వారానే నడుస్తున్నాయి. తాజా షటిల్ సర్వీసుల ద్వారా ఈ రెండు ప్రాంతాల మధ్య విమానయానం అందుబాటులోకి వచ్చింది. టికెట్ ధరలు రూ.4,700, రూ.5,751 వరకు ఉండటంతో కాస్త అధికంగా ఉన్నాయన్న విమర్శలు వస్తున్నాయి. విజయవాడ నుంచి ముంబాయికి కూడా ఇంచుమించు ఇంతే ధరతో ప్రయాణించగలుగుతున్నపుడు .. విజయవాడ-విశాఖల మధ్య అంత స్థాయిలో ధరలు ఉండటం పట్ల ప్రయాణికులు పెదవి విరుస్తున్నారు. విమానయాన సంస్థల మధ్య పోటీ ఉన్నపుడు చార్జీలు తగ్గాలి కానీ, పెరగటం పట్ల అసంతృప్తిని వ్యక్తం చేస్తున్నారు.

బాబోయ్.. బైపాస్ రోడ్డు!


పట్టణంలో సేకరించిన చెత్త తగులపెట్టగా వచ్చే పొగతో వాహన చోదకుల ఇబ్బందులు

» దుర్గంధం వెదజల్లుతున్న మైలవరం రహదారి
» ఖాళీ స్థలాల్లో ఎక్కడ చూసినా చెత్తే
» వ్యాధుల భయంతో ప్రజల ఆందోళన

(మైలవరం-ఆంధ్రజ్యోతి)

మైలవరం బైపాస్ రోడ్డు డంపింగ్ యార్డ్‌లా మారిపోయింది. పలు ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలలు, కళాశాలలకు ఆనుకుని ఉన్న బైపాస్ రోడ్డులో ఇష్టానుసారం చెత్తాచెదారాన్ని వేయడంతో కొత్త సమస్యలు తలెత్తుతున్నాయి. పారిశుధ్య సమస్యతో ప్రజలు బెంబేలెత్తుతున్నారు. చెత్త కుళ్లిపోయి తీవ్ర దుర్గంధం వెదజల్లుతుండటంతో ఆ రోడ్డున వెళ్లాలంటే విద్యార్థులు, వాహన చోదకులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. సమీపంలోనే లకిరెడ్డి హనిమిరెడ్డి ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు, ఏసీపీ, తహసీల్దార్, అగ్నిమాపక, ఫారెస్టు కార్యాలయాల్లో పనిచేసే ఉద్యోగులకు రోజూ దుర్గంధం బెడద తప్పడం లేదు. చెత్త వల్ల పాఠశాలల విద్యార్థులకు, ప్రభుత్వ కార్యాలయ సిబ్బందికి, స్థానిక నివాసితులకు అంటు వ్యాధుల భయం పట్టుకుంది. దోమలు, ఈగలు విపరీతంగా పెరిగిపోయాయని పలువురు భయాందోళన చెందుతున్నారు. దోమ కాటు వల్ల విష జ్వరాలు ప్రబలుతాయని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. సమీప ప్రాంతాల నుంచి సేకరించిన చెత్తను బైపాస్ రోడ్డులో వేసి దాన్ని తగలబెట్టడం వల్ల వచ్చే పొగ కారణంగా రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయని వాహన చోదకులు వాపోతున్నారు.

డంపింగ్ యార్డ్ ఉండాల్సిందే

గతంలో పట్టణంలో సేకరించిన చెత్తను చిన్న దళితవాడ సమీపంలో వేసేవారు. అటు తర్వాత పూర గుట్ట స్థలంలో చెత్తను డంప్ చేశారు. పూరగుట్టలో జగనన్న కాలనీ నిర్మాణం జరగడంతో ప్రస్తుతం పూరగుట్టకు వెళ్లే మార్గంలో ఓ వాగు పక్కనే చెత్తను వేస్తున్నారు. అది కాస్త దూరం సాకుతో బైపాస్ రోడ్డులో చెత్తను డంప్ చేస్తున్నారు. దీంతో సమస్య తలెత్తుతోంది.


ప్రభుత్వ పాఠశాల సమీపంలో వేసిన చెత్తాచెదారం

కనీసం రెండు ఎకరాల స్థలం కావాలి

పట్టణంలో సుమారు ఏడువేల నివాసాలున్నాయి. రైతు బజారు, కూరగాయల మార్కెట్, ప్రభుత్వాసుపత్రి, కళాశాలల హాస్టల్స్ నుంచి రోజుకు సుమారు 150 నుంచి 200 టన్నుల చెత్తను పంచాయతీ సిబ్బంది సేకరిస్తున్నారు. దాన్ని వేసేందుకు కనీసం రెండు ఎకరాల స్థలం డంపింగ్ యార్డ్ కింద ఉండాల్సిందే. ప్రస్తుతం ఎక్కడా డంపింగ్ యార్డ్ లేకపోవడంతో పట్టణంలో ఎక్కడ ఖాళీ స్థలం కనిపిస్తే అక్కడ చెత్తను డంప్ చేస్తున్నారు. రెవెన్యూ, పంచాయతీశాఖాధికారులు స్పందించి చెత్త డంపింగ్‌కు స్థలాన్ని సేకరించాల్సి ఉంది.

చెత్త వేయకుండా చూడాలి



- కుంభ గోవింద్, మైలవరం

చెత్త చెదారం నుంచి వచ్చే దుర్గధం పలు అంటు వ్యాధులు ప్రబలే అవకాశాలున్నాయి. చెత్తను తగులబెట్టే సమయంలో వచ్చే పొగ, మంట వల్ల ఇబ్బందులు పడుతున్నాం. నిత్యం రద్దీగా ఉండే ఈరోడ్డులో ఎప్పుడు ఏ ప్రమాదం జరగుతుందని భయం వేస్తుంది. అధికారులు స్పందించి చెత్తను అక్కడ వేయకుండా చూడాలి.

పిల్లలకు, సిబ్బందికి ఇబ్బందులు



- బాలు, ఎమ్మీవో

ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులతో పాటు ఉపాధ్యాయులకు చెత్త వల్ల ఇబ్బందులు తప్పడం లేదు. పాఠశాలకు ఆనుకొనే చెత్త చెదారం వేయడంతో దుర్వాసన పాఠశాలలోకి వస్తున్నది. చెత్త వల్ల పందుల సంచారం అధికంగా ఉంటోంది. పిల్లలు, ఉపాధ్యాయుల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని చెత్తను బైపాస్ రోడ్డులో వేయకుండా చర్యలు తీసుకోవాలి.

స్థలం సరిపోవడం లేదు

- మహమ్మద్ రఫీ, పంచాయతీ కార్యదర్శి

పూరగుట్ట సమీపంలో తాత్కాలికంగా ఉన్న స్థలం పట్టణంలో సేకరించిన చెత్త వేసేందుకు సరిపోవడం లేదు. దాంతో బైపాస్ రోడ్డులో కొన్నాళ్లు వేశారు. ఇప్పుడు ఆపేశారు. ఎవరైనా బైపాస్ రోడ్డులో చెత్త వేస్తే చర్యలు తీసుకుంటాం. పూర్తిస్థాయిలో చెత్తను డంప్ చేసేందుకు ఇంకాస్త స్థలం అవసరం ఉంది. ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్లి స్థలాన్ని కేటాయించేలా కోరతాం. చెత్త సమస్యకు పరిష్కారం లభించేలా చూస్తాం.

ఇంటర్వ్యూ..

రూ. 12 కోట్లతో..

కృష్ణా జిల్లాలో రహదారులకు మరమ్మతులు

» ఏప్రిల్ నాటికి రూ. 105 కోట్లతో 234 పనులకు ప్రతిపాదనలు
» ఆర్‌అండ్‌బీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఎస్.లోకేశ్వరరావు



జిల్లాలో రూ.12 కోట్లతో 53 రోడ్లకు మరమ్మతులు చేసే ప్రక్రియను యుద్ధప్రాతిపదికపై చేపడుతున్నట్టు ఆర్‌అండ్‌బీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఎస్.లోకేశ్వరరావు చెప్పారు. నాలుగేళ్లుగా జిల్లాలో మరమ్మతులు లేకపోవడంతో రోడ్లన్నీ గుంతలమయమయ్యాయి. కొన్నిచోట్ల ద్విచక్ర వాహనాలు వెళ్లలేని పరిస్థితి ఉంది. వర్షం వస్తే రహదారులు కాలువల్లా మారుతున్నాయి. గతుకులమయంగా ఉన్న రోడ్లపై ప్రయాణాలు చేస్తున్న సందర్భాల్లో కొందరు ప్రమాదాలకు గురవుతున్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత రోడ్ల మరమ్మతులపై దృష్టి సారించింది. ఈ నేపథ్యంలో నూతనంగా బాధ్యతలు స్వీకరించిన ఆర్‌అండ్‌బీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఎస్.లోకేశ్వరరావును 'ఆంధ్రజ్యోతి' పలకరించింది. దీనిపై ఆయన మాటల్లోనే..

? జిల్లాలో మరమ్మతులు లేక రోడ్లు దయనీయంగా ఉన్నాయి కదా?

● జిల్లాలో రోడ్లు గోతులమయంగా ఉన్న మాట వాస్తవమే. పలు ప్రాంతాల నుంచి ప్రజాప్రతినిధులు, సర్పంచ్‌లు రోడ్లకు మరమ్మతులు చేయాలని కోరుతున్నారు. రోడ్ల మరమ్మతులు చేసేందుకు ప్రభుత్వం ముందుకు వచ్చింది.

? మరమ్మతులపై దృష్టి సారిస్తున్నారా.. నిధులు వచ్చాయా?

● రోడ్ల మరమ్మతులపై దృష్టి సారిస్తున్నాం. తక్షణ పనులకు రూ.12.40 కోట్లు మంజూరయ్యాయి.

? ఎన్ని పనులకు ఎంత నిధులు మంజూరయ్యాయి?

● స్టేట్ హైవే కింద 13 పనులకు రూ. 2.9 కోట్లు, 32 మేజర్ డిస్ట్రిక్ట్ రోడ్లకు రూ.9.5 కోట్లు మంజూరయ్యాయి.

? నాలుగేళ్లుగా చాలా మంది కాంట్రాక్టర్లకు బిల్లులు చెల్లించడం లేదు కదా? పనులకు కాంట్రాక్టర్లు ముందుకు వచ్చారా?

● టెండర్లు పిలిచాం. కాంట్రాక్టర్లు ముందుకు వచ్చారు. పనులు అప్పగిస్తాం. డిసెంబర్‌లోగా ఎట్టి పరిస్థితుల్లో పనులు పూర్తి చేస్తాం. మచిలీపట్నం సబ్ డివిజన్‌తో పాటు అవనిగడ్డ, గుడివాడ, ఉయ్యూరు సబ్ డివిజన్లలో పూర్తిగా పాడైన రోడ్లకు ముందుగా మరమ్మతులు చేపడతాం.

? మిగిలిన పనుల సంగతేమిటి?

● ఓఆర్ గ్రాంటు కింద మరో రూ.105 కోట్లకు ఎస్టిమేట్లు తయారు చేశాం. స్టేట్ హైవేల్లో 49 పనులకు రూ.91 కోట్లు అవసరం. అలాగే 175 మేజర్ డ్రిస్టిక్ట్ రోడ్లకు రూ. 14 కోట్లు అవసరం ఉంది. ఈ నిధులతో రోడ్లను పూర్తిస్థాయిలో మరమ్మతులు చేయవచ్చు. వీటిల్లో రూ. 71 కోట్లతో మేజర్ మరమ్మతులు చేపట్టవలసి ఉంది. 2025 ఏప్రిల్ నాటికి జిల్లాలో రోడ్లు బాగుపడే అవకాశాలు ఉన్నాయి. అయితే కొత్త రోడ్లకు స్పెషల్ గ్రాంటు వస్తే గానీ వేయలేం.

(ఆంధ్రజ్యోతి, మచిలీపట్నం టౌన్)


గత ఆగస్టులో అవుట్ ఫాల్ స్లూయిస్ పరిశీలిస్తున్న మండలి బుద్ధప్రసాద్, టీడీపీ నేతలు

ఎట్టకేలకు కదిలిన ఫైలు

(7వ పేజీ తరువాయి)

ప్రభుత్వం ఏర్పడిన వెంటనే ఇదే విషయాన్ని బుద్ధప్రసాద్ ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లగా, జూలైలోనే రూ.38.75 కోట్లతో ఏడు అవుట్ ఫాల్ స్లూయిస్‌ల ఆధునీకరణకు ప్రతిపాదనలు పంపించారు. ఇటీవల కురిసిన భారీ వర్షాల సమయంలో అవుట్ ఫాల్ స్లూయిస్ ద్వారా మురుగునీరు బయటకు వెళ్లకపోవటంతో నాగాయలంక, కోడూరు మండలాల్లో దాదాపు 10 వేల ఎకరాల మేర ముంపునకు గురయ్యాయి. ఈ ముంపునకు అవుట్ పాల్ స్లూయిస్‌లే ప్రధాన కారణమని 'ఆంధ్రజ్యోతి' వరుస కథనాలు వెలువరించగా, ఎట్టకేలకు అధికారులు స్పందించారు.

నియోజకవర్గానికి రానున్న కేంద్ర బృందం

అవుట్‌పాల్ స్లూయిస్‌ల సమస్యలపై 'ఆంధ్రజ్యోతి'లో కథనాలు, ఎమ్మెల్యే బుద్ధప్రసాద్ అధికారులపై తెచ్చిన ఒత్తిడితో నీటి పారుదల శాఖ అధికారులు జూలైలో పంపిన ఫైలుకు మోక్షం లభించింది. సోమవారం ఇరిగేషన్ సీడీవో ఇంజనీరింగ్ బృందం ఉప్పుకాలువ, మంగలేరు, మేకల కాలువ, రత్నకోడు, ఇరాలి, కోడూరు మైనర్, పిట్టలంక మైనర్ డ్రెయిన్లపై శిథిలావస్థలో ఉన్న అవుట్‌ఫాల్ స్లూయిస్‌ను పరిశీలించనుంది. ఇరిగేషన్ అధికారులు జూలైలో పంపిన ప్రతిపాదనల మేరకు డిజైన్లు రూపొందించనున్నట్లు సమాచారం. ఈ ప్రక్రియ పూర్తయితే దివి ప్రాంత ప్రజలు దశాబ్దంన్నర కాలంగా ఎదురుచూస్తున్న అవుట్ పాల్ స్లూయిస్‌ల సమస్యకు పరిష్కారం లభించినట్లేనని రైతులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

అన్ని అవుట్ ఫాల్ స్లూయిస్‌లను పరిశీలిస్తాం

ఎమ్మెల్యే బుద్ధప్రసాద్ సూచనల మేరకు జూలైలో ఏడు అవుట్ ఫాల్ స్లూయిస్‌ల ఆధునీకరణకు ప్రతిపాదనలు పంపించాం. పరిపాలన ఆమోదం రావటానికి ముందే డిజైన్ల ఆమోదం పొందాల్సి ఉన్నందున సోమవారం నియోజకవర్గానికి సెంట్రల్ డిజైన్స్ ఇంజనీరింగ్ బృందం రానుంది. ఇరిగేషన్, డ్రైనేజీ అధికారులు వారితో కలసి వెళ్లి ఏడు అవుట్ ఫాల్‌స్లూయిస్‌ల సమస్యను వారి దృష్టిలో పెట్టి డిజైన్లను ప్రభుత్వ ఆమోదం కోసం పంపించనున్నాం.

- పులిగడ్డ వెంకటేశ్వరరావు, ఇరిగేషన్ శాఖ డీఈఈ

కృష్ణమ్మ ఒడిలో సీ ప్లేన్

(7వ పేజీ తరువాయి)

బెజవాడ-శ్రీశైలం మధ్య ఆధ్యాత్మిక బంధం

సీ ప్లేన్ ప్రాజెక్టుతో విజయవాడ - శ్రీశైలం మధ్యన ఆధ్యాత్మిక బంధం ఏర్పడనుంది.శ్రీదుర్గామల్లేశ్వరస్వామి దేవస్థానాన్ని దర్శించుకున్న భక్తులు శ్రీశైలంలోని శ్రీభ్రమరాంబ సమేత మల్లిఖార్జునలను కూడా దర్శించుకునే భాగ్యం సీ ప్లేన్ ద్వారా కలగనుంది. ఈ రెండు ప్రాంతాల మధ్యన టెంపుల్ టూరిజం మరింత అభివృద్ధి చెందనుంది.

పర్యాటక రంగానికి మరింత ఊతం

సీ ప్లేన్ ప్రాజెక్టు వల్ల పర్యాటక రంగానికి మరింత ఊతం ఇచ్చినట్టు అవుతుంది. కృష్ణానది, గోదావరి, పెన్నా తదితర నదుల తీరాల వెంబడి ఆహ్లాదకరమైన ప్రకృతి సంపద ఉంది. అలాగే ఎంతో చరిత్ర కలిగిన దేవాలయాలు ఉన్నాయి. సీ ప్లేన్ ప్రాజెక్టుల వల్ల పర్యాటకంగా, ఆధ్యాత్మికంగా ఈ ప్రాంతాలు అభివృద్ధి చెందటానికి అవకాశం ఉంటుంది.

మరిన్ని ప్రాంతాలకు సీ ప్లేన్ సర్వీసులు

తొలి దశలో విజయవాడ నుంచి శ్రీశైలానికి సీ ప్లేన్ సర్వీసును ప్రారంభిస్తున్నారు. ఈ సర్వీసుకు వచ్చిన ఆదరణను దృష్టిలో పెట్టుకుని విజయవాడ- హుస్సేన్‌సాగర్, విజయవాడ - విశాఖపట్నం రూట్లపై కూడా సీ ప్లేన్ సర్వీసులను నడిపేందుకు దృష్టి సారిస్తారు. ముందు విజయవాడ - శ్రీశైలం మధ్యన సర్వీసుకు వచ్చే డిమాండ్‌ను పరిగణనలోకి తీసుకుని ఆ మేరకు మిగిలిన రూట్లపై దృష్టి సారిస్తారు.

సీకే నాయుడు క్రికెట్..

ఆంధ్రా తొలి ఇన్నింగ్స్ 108/6

విజయవాడ స్పోర్ట్సు, అక్టోబరు 27 (ఆంధ్రజ్యోతి) : మూలపాడు వేదికగా దేవినేని వెంకటరమణ క్రికెట్ గ్రౌండ్స్‌లో ఆంధ్రా, విదర్భ జట్ల మధ్య బీసీసీఐ పర్యవేక్షణలో కల్నల్ సీకే నాయుడు ట్రోఫీ మ్యాచ్ ఆదివారం ప్రారంభమైంది. టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకున్న విదర్భ జట్టు తొలి ఇన్నింగ్స్‌లో 56.5 ఓవర్లలో 212 పరుగులకు ఆలౌటయ్యింది. ఎండీ ఫయాజ్ 52, ఆశిత్ సింగ్ 84 అర్ధసెంచరీలతో జట్టును ఆదుకున్నారు. ఆంధ్రా బౌలర్లు శ్రీకర్ 3, సాకేత్ రామ్ 3, జి.సుమిత్ రెండేసి వికెట్లను తీశారు. అనంతరం ఇన్నింగ్స్ ఆరంభించిన ఆంధ్రా ఆట ముగిసే సమయానికి 108/6తో ఉంది. రేవంత్‌రెడ్డి 22, జీఎస్‌పీ తేజ 39 పరుగులతో ఆడుతున్నారు. గణేష్‌కు 4, జగ్‌జాట్‌కు 2 వికెట్లు లభించాయి.

కీసర రీచ్‌లో ఇసుక దుమారం!

» చర్యలు చేపట్టినా ఆగని దందా
» అర్ధరాత్రి అక్రమ తరలింపునకు యత్నం

కంచికచర్ల, అక్టోబరు 27 (ఆంధ్రజ్యోతి) : ప్రత్యేక టీములు డ్రోన్ల ద్వారా పర్యవేక్షిస్తున్నప్పటికీ నందిగామ, జగ్గయ్యపేట నియోజకవర్గాల్లో ఇసుక దందాకు మాత్రం ఇంకా పూర్తిస్థాయిలో బ్రేక్ పడలేదు. శనివారం రాత్రి కీసర స్టాక్ పాయింట్‌లో టిప్పర్లకు ఇసుక లోడ్‌చేసి, విజయవాడ తరలించినట్టుగా స్థానికులు ఆరోపిస్తున్నారు. నందిగామ, జగ్గయ్యపేట నియోజకవర్గాల్లో ఇసుక దందాపై శనివారం 'ఆంధ్రజ్యోతి'లో వచ్చిన కథనం ప్రకంపనలు సృష్టించింది. రీచ్‌ల్లో ఇసుక అక్రమ తవ్వకాలు, లారీలు, టిప్పర్ల ద్వారా ఇతర ప్రాంతాలకు యథేచ్ఛగా సాగుతున్న అక్రమ రవాణాకు అడ్డుకట్ట వేసేందుకు విజయవాడ పోలీస్ కమిషనర్ రాజశేఖరబాబు నడుంబిగించారు. మూడు ప్రత్యేక బృందాలు వెంటనే రంగంలోకి దిగాయి. ఎక్కడికక్కడ రీచ్‌లు, స్టాక్ పాయింట్లను డ్రోన్లతో తనిఖీ చేశారు. ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసినప్పటికీ ఇసుక దోపిడీ పూర్తిగా ఆగలేదని స్థానికులు ఆరోపిస్తున్నారు. శనివారం అర్ధరాత్రి పెండ్యాల రీచ్‌కు విజయవాడ నుంచి ఒక నేతకు చెందిన నాలుగు లారీల్లో కొంతమేర డంప్ చేసిన ఇసుకను లోడ్ చేశారు. విషయం తెలుసుకున్న స్థానికులు లారీలను అడ్డగించారు. ఇసుక అక్రమ రవాణాకు వీల్లేదంటూ పట్టుబట్టారు. ఇరుపక్షాల మధ్య తీవ్ర వాగ్వివాదం జరుగుతుండగా, పోలీసులు రావడంతో ఇసుక అన్‌లోడింగ్ చేసి లారీలు వెళ్లిపోయాయి. అయితే కీసర స్టాక్ పాయింట్ నుంచి ఇసుక లోడ్ చేసుకుని కొన్ని టిప్పర్లు విజయవాడ వెళ్లాయని స్థానికులు చెబుతున్నారు. ఇసుక దోపిడీ వ్యవహారం స్థానికంగా పెద్ద దుమారమే రేపుతోంది.


పెండ్యాల రీచ్

ఇసుక దందాకు పాల్పడితే కఠిన చర్యలు :

ఎమ్మెల్యే సౌమ్య



వ్యక్తిగత అవసరాల పేరుతో ఇసుక అక్రమ వ్యాపారం చేసేవారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని నందిగామ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య హెచ్చరించారు. ఈ మేరకు ఆదివారం ఆమె ఓ ప్రకటన విడుదల చేశారు. స్థానిక అవసరాలకు ఉచితంగా ఇసుక తీసుకువెళ్లేందుకు ప్రభుత్వం అవకాశం కల్పించిందని, స్థానిక అధికారులకు సమాచారం ఇచ్చిన తర్వాతనే ఇసుక కావాల్సిన వారు రీచ్‌ల్లో తవ్వకాలు జరపాలన్నారు. ఇసుక అక్రమ రవాణా చేసిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఆమె హెచ్చరించారు.


సమావేశంలో మాట్లాడుతున్న బొప్పరాజు వెంకటేశ్వర్లు

పీఆర్‌సీని వెంటనే ప్రకటించాలి

» బొప్పరాజు వెంకటేశ్వర్లు

మచిలీపట్నం టౌన్, అక్టోబరు 27 (ఆంధ్రజ్యోతి) : ఉద్యోగులకు రావాల్సిన పీఆర్‌సీని వెంటనే ప్రకటించాలని ఏపీ జేఏసీ అమరావతి ఛైర్మన్, రెవెన్యూ ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు బొప్పరాజు వెంకటేశ్వర్లు ప్రభుత్వాన్ని కోరారు. ఆదివారం అమరావతి నాల్గవ తరగతి ఉద్యోగుల రాష్ట్ర సంఘ కార్యవర్గ సమావేశంలో ఆయన మాట్లాడారు. ఉద్యోగుల న్యాయమైన కోర్కెలు నెరవేర్చాలన్నారు. బకాయిలు వెంటనే చెల్లించాలన్నారు. సమావేశంలో గ్రామ, వార్డు సచివాలయ ఉద్యోగుల సంఘ రాష్ట్ర అధ్యక్షుడు ఆర్గయ్య, మచిలీపట్నం రెవెన్యూ ఉద్యోగుల సంఘ కార్యదర్శి శ్యాం గౌడ్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తోట చెన్నప్ప, ఉపాధ్యక్షుడు ఎస్.సుబ్రహ్మణ్యం, కోశాధికారి శ్రీనివాసులు, ప్రచార కార్యదర్శి కృష్ణ, ఉపాధ్యక్షుడు శ్రీనివాసరావు, కృష్ణాజిల్లా అధ్యక్షుడు కేవీ ప్రసాద్ తదితరులు మాట్లాడారు.


గోపాలన్, చైతన్యలను సత్కరిస్తున్న ఇంపీకప్స్ డైరెక్టర్ వేములు భానుప్రకాష్

ఆయుర్వేదంలో నూతన ఆవిష్కరణలు శుభపరిణామం

ఆటోనగర్, అక్టోబరు 27 (ఆంధ్రజ్యోతి) : ప్రపంచ ఆరోగ్య వ్యవస్థలో ఆయుర్వేదం సామర్థ్యం పెంచే ప్రణాళికలతో భారత ప్రభుత్వం నూతన ఆవిష్కరణలు ప్రోత్సహించడం శుభపరిణామమని ఇంపీకప్స్ డైరెక్టర్ వేముల భానుప్రకాష్ అన్నారు. ఆదివారం ది ఇండియన్ మెడికల్ ప్రాక్టీషర్స్ కో-ఆపరేటివ్ ఫార్మసీ అండ్ స్టోర్స్ ఇంపీకప్స్ పంచకర్మ ఆసుపత్రిలో జాతీయ ఆయుర్వేద దినోత్సవం పురస్కరించుకుని 'ఆయుర్వేద సద్వైద్య సంభాష పరిషద్' కార్యక్రమం నిర్వహించారు. అనంతరం కె.ఎస్.ఆర్ గోపాలన్, డాక్టర్ చైతన్యలను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఆయుర్వేద పరిశ్రమల బలోపేతానికి రాష్ట్ర ప్రభుత్వం దృష్టి సారించాలని కోరారు. కార్యక్రమంలో స్నిగ్ధ ఆయుర్వేద హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ కె.ఎస్ ఆర్ గోపాలన్, డాక్టర్ పమ్మి సూర్యకుమార్, డాక్టర్ ఆదర్శ్, డాక్టర్ ప్రియాంక, డాక్టర్ జాబిల్లీ పాల్గొన్నారు.

ఘనంగా ఉప్పలపాటి జన్మదిన వేడుక


ఉప్పలపాటి ఉదయ భాస్కరరాజుకు జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతున్న సంస్థ డైరెక్టర్లు

అజిత్‌సింగ్‌నగర్, అక్టోబరు 27 (ఆంధ్రజ్యోతి) : ప్రముఖ రియల్ ఎస్టేట్ సంస్థ రైజ్ ఎన్ రైజ్ చైర్మన్ ఉప్పలపాటి ఉదయ భాస్కరరాజు జన్మదిన వేడుకలు ఆదివారం ఘనంగా జరిగాయి. ఆంధ్రప్రభ కాలనీలోని సంస్థ కార్యాలయంలో డైరక్టర్లు, నగర ప్రముఖులు, వ్యాపారవేత్తలు, రైతులు, మార్కెటింగ్ సిబ్బంది సమక్షంలో ఉదయ భాస్కరరాజు కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఎనిమిదేళ్లుగా పేద, మధ్య తరగతి ప్రజలకు అతి తక్కువ ధరకే అప్రూవ్‌డ్ లేఅవుట్లలో ఇళ్ల స్థలాలు అందిస్తున్నామని తెలిపారు. నూతనంగా ప్రారంభించిన కొత్తూరు తాడేపల్లి గ్రామ పరిధిలోని 'క్యాపిట్ స్పేస్ ఫేజ్-2' నగరానికి 12 కిలోమీటర్లు, వెస్ట్ బైపాస్‌కు 4 కిలోమీటర్లు, జెడ్ సిటీకి 2 కిలోమీటర్ల దూరంలో ఉందని తెలియజేశారు. రాజధాని అమరావతికి అతి తక్కువ దూరంలో నివాస యోగ్యమైన స్థలాలను అందజేస్తున్న నమ్మకమైన సంస్థ రైజ్ ఎన్ రైజ్ అని భాస్కరరాజు పేర్కొన్నారు. కార్యక్రమంలో సంస్థ డైరక్టర్లు ఎంవీ నాగరాజు, ఎన్.సన్యాసిరావు, ఎ.పెద్దిరాజు, వీసీ, కుమార్, టి.రాజు, ఎంవీవీ కృష్ణారావు చైర్మన్‌కు పుష్పగుచ్ఛాన్ని అందజేసి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు.

విజయసాయిరెడ్డిపై గన్నవరం స్టేషన్‌లో ఫిర్యాదు

గన్నవరం, అక్టోబరు 27 (ఆంధ్రజ్యోతి) : టీడీపీ అధినేత సీఎం చంద్రబాబుపై అనుచిత వ్యాఖ్యలు చేసిన వైసీపీ నేత విజయసాయిరెడ్డిపైన చట్ట పరమైన చర్యలు తీసుకోవాలని తెలుగు యువత నేతలు డిమాండ్ చేశారు. ఆదివారం స్థానిక స్టేషన్‌లో సీఐ శివప్రసాద్‌కు ఫిర్యాదు అందజేశారు. ఈ సందర్భంగా తెలుగుయువత నియోజకవర్గ అధ్యక్షుడు పరుచూరి నరేష్ మాట్లాడుతూ, విజయసాయిరెడ్డి చంద్రబాబుపై అనుచిత వ్యాఖ్యలు సరికాదన్నారు. ఇలాంటి రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేయకుండా చర్యలు తీసుకుని శాంతి భద్రతలను కాపాడాలన్నారు. వైఎస్ రాజశేఖర్‌రెడ్డి మృతి, వైఎస్ షర్మిళ, వైఎస్ జగన్ వివాదం వెనుక చంద్రబాబు హస్తం ఉందన్న విషప్రచారం మానుకోవాలని, లేకుంటే తీవ్ర పరిణామాలు తప్పవని హెచ్చరించారు. గత వైసీపీ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు ఎందుకు విచారణ చేయలేదని ప్రశ్నించారు. ఫిర్యాదు చేసిన వారిలో తెలుగు యువత రాష్ట్ర కార్యదర్శి కొసరాజు సాయి, తాటిపాముల నాగయ్య, మేడేపల్లి రమ, వంగా అయ్యప్ప రెడ్డి, అలుగోజి నాగబాబు, చల్లగుల్ల సందీప్, పూర్ణ, బొబ్బ సాయి, ఎల్లా రఘు, తంగిరాల శ్రీనివాసరావు తదితరులు ఉన్నారు.


సీఐ శివప్రసాద్‌కు ఫిర్యాదు చేస్తున్న తెలుగు యువత నేతలు

ఇదేం పంచాయితీ

(7వ పేజీ తరువాయి)

తుమ్మలపాలెం పంచాయతీలకు ఒకే పంచాయతీ కార్యదర్శి పనిచేసేవారు. ఈ పంచాయతీ కార్యదర్శి పెడన మండలానికి ఇటీవల బదిలీపై వెళ్లిపోయారు. వాడపాలెంలో జరిగిన అభివృద్ధి పనులకు సంబంధించి బిల్లులు చేయకుండా, రికార్డులను తనవద్దే ఉంచుకున్న విషయంపై పంచాయతీ సర్పంచ్ ఎం.రాజకుమార్ ఈ నెల 21న కలెక్టరేట్‌కు వచ్చి మీకోసంలో ఫిర్యాదు చేశారు. తమకు కనీస సమాచారం ఇవ్వకుండానే పంచాయతీతో సంబంధం లేని కార్యదర్శి సహాయంతో నిధులను డ్రాచేశారని ఫిర్యాదులో పేర్కొన్నారు. పెదపట్నం పంచాయతీలోనూ రికార్డులు అప్పగించకపోవడంతో ఈ అంశంపైనా పంచాయతీ పాలకవర్గ సభ్యులు అధికారులకు ఫిర్యాదు చేసేందుకు సిద్ధమవుతున్నారు. పామర్రు మండలంలోని ఎలకుర్రు, రాపర్ల, నిమ్మలూరు పెదమద్దాలి తదితర పంచాయతీల నుంచి బదిలీపై వెళ్లిన పంచాయతీ కార్యదర్శులు పూర్తిస్థాయిలో రికార్డులను అప్పగించలేదని సమాచారం. దీంతో ఈ పంచాయతీలో పనులు చేసేందుకు, పరిపాలన కొనసాగించేందుకు కొంతమేర అడ్డంకులు ఏర్పడుతున్నాయి. పెడన, గూడూరు, కృత్తివెన్ను మండలాల్లోని పంచాయతీల్లోనూ ఇదే పరిస్థితి నెలకొంది. గన్నవరం నియోజకవర్గంలో పంచాయతీల్లో పనిచేసే కార్యదర్శులలో దాదాపు అందరినీ బదిలీ చేశారు. ఈ నియోజకవర్గంలో అధికశాతం పంచాయతీలలో బదిలీపై వెళ్లిన వారు కొత్తగా వచ్చిన వారికి ఇంకా రికార్డులు అప్పగించకపోవడం గమనార్హం. బదిలీపై వెళ్లిన పంచాయతీ కార్యదర్శులు రికార్డులు అప్పగించని అంశంపై ఉన్నతాధికారులు ఎలాంటి చర్యలు తీసుకుంటారో వేచిచూడాలి.

మైనర్ బాలికతో

పెళ్లికి యత్నం!

» పోలీసుల రాకతో పరారీ
» నిందితుడి కోసం గాలింపు

గుణదల, అక్టోబరు 27 (ఆంధ్రజ్యోతి) : ప్రసాదంపాడులోని కవుతావారి తోటలోగల శివాలయంలో ఓ మైనర్ బాలిక వివాహాన్ని ముందస్తు సమాచారంతో పోలీసులు అడ్డుకున్నారు. రామవరప్పాడు రాజులబజార్‌లోని ఓ అపార్ట్‌మెంట్ వాచ్‌మెన్ కుమార్తె (17)ను మూడేళ్లుగా ప్రసాదంపాడుకు చెందిన రాఘవ(23) ప్రేమపేరుతో వేధిస్తున్నాడు. కొద్ది రోజుల క్రితం ఆమె ఇంటికి వెళ్లి బాలిక పెళ్లి చేసుకుంటానని ఆమె తల్లిదండ్రులను ఒప్పించాడు. సదరు యువకుడు గంజాయి బ్యాచ్‌లో తిరుగుతాడన్న విషయం బాలిక తల్లిదండ్రులకు తెలియదు. 26వ తేదీ శనివారం రాత్రి ప్రసాదంపాడు గ్రామ శివారులోగల కవుతావారి తోటలోగల శివాలయంలో తన పెళ్లి అని రాఘవ స్నేహితులకు 10 రోజుల ముందే తెలియజేశాడు. పెళ్లికి అన్ని ఏర్పాట్లు చేసుకున్నాడు. బాలికకు 18 సంవత్సరాలు నిండలేదని రాఘవను పలువురు ప్రశ్నించడంతో ఎవరికీ చెప్పకుండా రెండ్రోజుల ముందు బాలికను తీసుకుని పరారయ్యాడు. విషయం తెలుసుకున్న పటమట సీఐ పవన్ కిషోర్, సెక్టార్ ఎస్ఐ హరికృష్ణలు సిబ్బందితో ఘటనా స్థలానికి చేరుకున్నారు. అప్పటికే బాలికతో రాఘవ ఉడాయించాడని తెలిసి బాలిక తల్లిదండ్రులకు రాఘవ నేరచరిత్ర చెప్పి వారు ఊళ్లోకి వస్తే తెలియజేయాలన్నారు. మైనర్‌కు వివాహం చేస్తే ఎవరైనా శిక్షార్హులేనని హెచ్చరించారు.


స్కూల్ ఎడ్యుకేషన్ సర్వీసెస్ అసోసియేషన్ నూతన కార్యవర్గం

నూతన కార్యవర్గం

మచిలీపట్నం టౌన్, అక్టోబరు 27 (ఆంధ్రజ్యోతి) : కృష్ణాజిల్లా స్కూల్ ఎడ్యుకేషన్ సర్వీసెస్ అసోసియేషన్ అధ్యక్షుడిగా ఎండీ ఇదయతుల్లా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఆదివారం ఇక్కడ జరిగిన ఎన్నికల్లో ఇదయతుల్లా అధ్యక్షుడుగా, ఎం.ఫణికుమార్ కార్యదర్శిగా, ఎండీ అబ్దుల్ గఫూర్ కోశాధికారిగా, ఎండి బాబర్ ఉపాధ్యక్షుడిగా ఎన్నికయ్యారు. వీరితో పాటు ఆర్గనైజింగ్ సెక్రటరీగా టి. సుధాకర్, మహిళా కార్యదర్శిగా ఎం.కల్పన ఎన్నికయ్యారు. ఎన్నికల అధికారిగా జి.బాలకృష్ణ, అసిస్టెంట్ ఎన్నికల అధికారిగా వి.శివలీల, ఎన్నికల పరిశీలకురాలిగా బి.పద్మకుమారి వ్యవహరించారు.

బ్రాయిలర్ ధరలు



అమరావతి	(రూ.లలో)
బ్రాయిలర్ బర్డ్	125,134, 145
చికెన్ విత్ స్కిన్	240
చికెన్ స్కిన్‌లెస్	250

నెక్ కోడిగుడ్డు ధర (100)

విజయవాడ జోన్ రైతు ధర రూ. 545

పట్టభద్రుల ఓటర్ల నమోదు

ఉయ్యూరు, అక్టోబరు 27 (ఆంధ్రజ్యోతి) : త్వరలో జరుగనున్న గుంటూరు, కృష్ణా పట్టభద్రుల నియోజకవర్గ ఎన్నికకు ఓటర్లుగా చేరి ఓటుహక్కు సద్వినియోగం చేసుకోవాలని తెలుగు యువత జిల్లా అధ్యక్షుడు దండమూడి చౌదరి అన్నారు. గండిగుంటలో ఆదివారం పర్యటించి పట్టభద్రులైన వారిని కలసుకుని ఓటర్లుగా నమోదు చేసుకోవాలని కోరారు.



బాణసంచా దుకాణాల వద్ద
భద్రతా ప్రమాణాలు పాటించాలి

ఉంగుటూరు, అక్టోబరు 27 (ఆంధ్రజ్యోతి) : దీపావళి పండుగను పురస్కరించుకుని మండల పరిధిలోని వివిధ గ్రామాల్లో ఎలాంటి అనుమతులు లేకుండా, సరైన భద్రతా ప్రమాణాలు పాటించకుండా బాణసంచా విక్రయ దుకాణాలు ఏర్పాటు చేసే వారిపై చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని ఆత్కూరు, ఉంగుటూరు పీఎస్‌ల ఎస్సైలు చావా సురేష్, యు.గోవిందులు హెచ్చరించారు. ఆదివారం వారు విలేకరులతో మాట్లాడుతూ, దీపావళి పండుగను ప్రశాంత వాతావరణంలో ప్రజలందరూ ఆనందోత్సాహాలతో జరుపుకునేందుకు బాణసంచా దుకాణదారులందరూ సహకరించాలన్నారు. ప్రజల క్షేమం, భద్రతను దృష్టిలో పెట్టుకుని టపాసుల దుకాణదారులు జనావాసాలకు దూరంగా, బహిరంగ ప్రదేశాల్లో తాత్కాలిక విక్రయ దుకాణాలు ఏర్పాటు చేసుకోవాలన్నారు. ఎలాంటి ప్రమాదాలు జరుగకుండా ఆయా దుకాణాల వద్ద భద్రతాపరమైన జాగ్రత్తలు, రక్షణ ఏర్పాట్లు చేసుకోవాలని తెలిపారు. తాత్కాలిక దుకాణాల ఏర్పాటుకు తప్పనిసరిగా అనుమతులు తీసుకోవాలని, నిబంధనలకు విరుద్ధంగా విక్రయాలు జరిపే వారిపై చట్టప్రకారం చర్యలు తప్పవని ఎస్సైలు స్పష్టం చేశారు.

చెకుముకి సైన్స్ పోటీల్లో
స్రవంతి హైస్కూల్ విద్యార్థుల ప్రతిభ



విజేతలను అభినందిస్తున్న ప్రిన్సిపాల్ కొమ్మినేని రామకృష్ణ

గన్నవరం, అక్టోబరు 27 (ఆంధ్రజ్యోతి): విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికితీసేందుకు పోటీలు దోహదపడతాయని ప్రిన్సిపాల్ కొమ్మినేని రామకృష్ణ అన్నారు. స్థానిక స్రవంతి హైస్కూల్ విద్యార్థులు ఎం.ప్రణీతి, వై.యశ్వంత్ పవన్, సీహెచ్ రిత్విక్‌లు మచిలీపట్నంలో జరిగిన జిల్లాస్థాయి చెకుముకి సైన్స్ టెస్ట్, క్విజ్‌లో తమ ప్రతిభ చూపి ప్రథమ స్థానంలో నిలిచారు. ఆదివారం వారిని అభినందిస్తూ రామకృష్ణ మాట్లాడారు. విద్యార్థులకు చదువుతో పాటు అన్ని రంగాల్లో శిక్షణ ఇస్తున్నట్లు తెలిపారు. విశాఖపట్నంలో జరిగే రాష్ట్రస్థాయి పోటీలకు ముగ్గురు విద్యార్థులు ఎంపికయ్యారని తెలిపారు.

ప్రమాదకరంగా..!

- ఒరిగిపోయిన విద్యుత్ స్తంభాలు
- పట్టించుకోని అధికారులు
- భయపడుతున్న కొణతనపాడు, యార్లగడ్డగూడెం గ్రామస్థులు

(కంకిపాడు ఆంధ్రజ్యోతి)

మండలంలోని ప్రొద్దుటూరు శివారు కొణతనపాడు ప్రధాన రహదారి వెంబట ఉన్న విద్యుత్ స్తంభాలు ప్రమాదకరంగా మారాయి. విద్యుత్ స్తంభాలు ఎప్పుడు పడిపోతాయా అని గ్రామస్థులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. విద్యుత్ స్తంభాలు పడిపోతే కొణతనపాడుతో పాటు, యార్లగడ్డగూడెం గ్రామాల ప్రజలకు తీవ్ర ఇబ్బందులు తప్పదు. పెనుప్రమాదం చోటు చేసుకోక ముందే విద్యుత్ శాఖ అధికారులు తక్షణ చర్యలు తీసుకోవాలని గ్రామస్థులు కోరుతున్నారు.



ఒరిగిపోయిన విద్యుత్ స్తంభాలు

పంచారామాలకు ఆర్టీసీ ప్రత్యేక బస్సులు

గన్నవరం, అక్టోబరు 27 (ఆంధ్రజ్యోతి) : స్థానిక ఆర్టీసీ డిపో నుంచి పంచారామా లకు ప్రత్యేక బస్సులు ఏర్పాటు చేస్తున్నట్లు డిపో మేనేజర్ పి.శివాజీ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. నవంబరు 2వ తేదీన నుంచి కార్తీకమాసం ప్రారంభం కానున్నదని ప్రతి ఆది, సోమవారాల్లో డిపో నుంచి ఒకే రోజు పంచారామాలు దర్శించడానికి ప్రత్యేక బస్సులను నడుపుతున్నట్లు తెలిపారు. బస్సులు తెల్లవారు ఝామును 3మూడు గంటలకు గన్నవరంలో బయలుదేరి అమరావతి, భీమవరం, పాలకొల్లు, ద్రాక్షరామం, సామర్లకోట ప్రాంతాల్లోని శైవక్షేత్రాల్లో పరమేశ్వరుడిని దర్శించుకుని అదే రోజు రాత్రికి డిపోకు బస్సు చేరుతుందన్నారు. ఇతర వివరాలకు 87909-96090, 73829-05633 నెంబర్‌లను సంప్రదించాలని కోరారు.

అరుణాచలానికి..

ఉయ్యూరు, అక్టోబరు 27 (ఆంధ్రజ్యోతి) : అరుణాచలం యాత్రకు ఉయ్యూరు నుంచి సూపర్ లగ్జరీ బస్సు నడుపుతున్నట్టు డిపో మేనేజర్ కెఎస్ఆర్‌కె ప్రసాద్ తెలిపారు. నవంబరు 4వ తేదీ సోమవారం రాత్రి 8 గంటలకు స్థానిక ఆర్టీసీ బస్టాండ్ నుంచి బస్సు బయలుదేరి మరుసటి రోజు ఉదయం కపిలతీర్థం చేరుకుని అక్కడ నుంచి అలివేలుమంగాపురం, కాణిపాకం వినాయకుని దర్శనం అనంతరం సిరిపురం గోల్డెన్ టెంపుల్‌లో దైవదర్శనం అక్కడ నుంచి అరుణాచలం చేరుకుంటుందన్నారు. అక్కడ గిరి ప్రదక్షణ చేసుకుని దర్శనం తరువాత బయలుదేరి బుధవారం కాంచిపురం, విష్ణుకంచి, కామక్షమ్మగుడి, బంగారుబల్లి దర్శనం చేసుకుని తిరుత్తణి కుమారస్వామి దర్శించుకుని గురువారం ఉదయం శ్రీకాళహస్తి, కోటప్పకొండ దర్శనం తరువాత ఉయ్యూరు చేరుకుంటుందని తెలిపారు. ఇతర వివరాలకు 8919366868, 9553205796 సెల్ నంబర్లకు సంప్రదించవచ్చని పేర్కొన్నారు.

ప్రజల ఆకాంక్షలు తీరేది చంద్రబాబుతోనే

టీడీపీ రాష్ట్ర కార్యదర్శి వడ్రాణం హరిబాబు

హనుమాన్‌జంక్షన్, అక్టోబరు 27 (ఆంధ్రజ్యోతి) : రాష్ట్ర ప్రజల ఆకాంక్షలను నెరవేర్చడానికి కూటమి ప్రభుత్వం ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు కృషి చేస్తున్నారని టీడీపీ రాష్ట్ర కార్యదర్శి వడ్రాణం హరిబాబు తెలిపారు. అనారోగ్యం కారణంగా దాదాపు నెల రోజులుగా విశ్రాంతి తీసుకుంటున్న టీడీపీ బాపులపాడు మండల అధ్యక్షుడు దయాల రాజేశ్వరరావును ఆదివారం వడ్రాణం హరిబాబు పరామర్శించారు. రాజేశ్వరరావు యోగక్షేమా లు అడగి తెలుసుకొని త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా హరిబాబు మాట్లాడుతూ, ఎన్నికల్లో కూటమి ఇచ్చిన వాగ్దానాలను ప్రాధాన్యత క్రమంలో అమలు చేస్తూ ప్రజారంజకంగా పరిపాలనను ముందుకు తీసుకువెళుతున్నట్లు తెలిపారు.



టీడీపీ బాపులపాడు మండల అధ్యక్షుడు దయాల రాజేశ్వరరావును పరామర్శిస్తున్న వడ్రాణం హరిబాబు

కార్యక్రమంలో రాష్ట్ర టీడీపీ కార్యనిర్వాహక కార్యదర్శి చిరుమామిళ్ల సూర్యం తదితరులు పాల్గొన్నారు.

పశుగణన పోస్టర్ ఆవిష్కరణ



ఉయ్యూరు, అక్టోబరు 27 (ఆంధ్రజ్యోతి): పశుసంపదను కాపాడుకో పోతే అవి అంతరించి పోయే పరిస్థితులు ఏర్పడతాయని చినఓగిరాల సర్పంచ్ యెనిగళ్ల శిరీష ఆందోళన వ్యక్తం చేశారు. పశుగణన పోస్టర్‌ను చినఓగిరాల పశువైద్యశాలలో టీడీపీ మండల అధ్యక్షుడు యెనిగళ్ల కుటుం బరావు, పశు సం వర్ధకశాఖ అధికారులతో కలసి ఆవిష్క రించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పశువుల సంఖ్య తెలుసుకు నేందుకు ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా పశుగణన ప్రారంభించిందని, పశువుల లెక్కలు పక్కాగా చేయాలని ఉద్యోగులకు సూచించారు. పశుసం వర్ధక శాఖ ఉయ్యూరు ఏడీ రామశేఖర్, పాలకేంద్రం అధ్యక్షుడు ఎం.సీతారామస్వామి, పశువైద్యులు డి.వీణ, వేణు పాల్గొన్నారు.

కార్యకర్తలకు అండగా టీడీపీ సభ్యత్వం

హనుమాన్‌జంక్షన్‌రూరల్, అక్టోబరు 27 (ఆంధ్రజ్యోతి) : సంక్షేమ పథకాలను సకాలంలో అమలు చేస్తూ రాష్ట్రాభివృద్ధికి కృషి చేస్తున్న టీడీపీలో శాశ్వత సభ్యత్వం తీసుకోవడం ద్వారా రాష్ట్రాభివృద్ధిలో భాగస్వా ములవుదామని రాష్ట్ర రైతు కార్యదర్శి వేములపల్లి శ్రీనివాసరావు, వల్లూరిపల్లి ప్రసాద్ అన్నారు. వేలేరు, కొత్తపల్లి టీడీపీ గ్రామ కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి టీడీపీ సభ్యత్వ నమోదు కార్యక్రమం ప్రారంభించారు. వేలేరులో టీడీపీ అధ్యక్షుడు కాజ సురేష్, కార్యదర్శి అంగడాల సీతారామ స్వామి, దోనవల్లి బాపారావు, లక్ష్మణరావు, రామారావు, యార్లగడ్డ సాంబశివరావు, కోడూరు మోహనరావు, మహిళ అధ్యక్షురాలు వల్లూరి రాణి, తానంకి రాణి పాల్గొన్నారు. కొత్తపల్లిలో పుట్టా సురేష్, అక్కినేని రవి, పొట్లూరి బెనర్జీ, సుధాకర్, గోకుల్ పాల్గొన్నారు.



వేలేరులో చేపట్టిన టీడీపీ సభ్యత్వ నమోదులో వేములపల్లి శ్రీనివాసరావు, కాజ సురేష్

• విజయవాడ రూరల్ : టీడీపీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని మండల టీడీపీ అధ్యక్షుడు గొడ్డళ్ల చిన్నరామారావు ఆదివారం ఓ ప్రకటనలో కోరారు. సోమవారం టీడీపీ సభ్యత్వ నమోదు ప్రారంభమవుతుందని పేర్కొన్నారు.

ఆరోగ్యం పట్ల ప్రతి ఒక్కరికీ అవగాహన అవసరం

హనుమాన్‌జంక్షన్‌రూరల్, అక్టోబరు 27(ఆంధ్రజ్యోతి) : గ్రామీణ ప్రాంతాల్లోని ప్రజల ఆరోగ్యం పట్ల అవగాహన కలిగించడం కోసం లయన్స్ ఆధ్వర్యంలో నిర్వహించే వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని మాజీ గవర్నర్ ఎఆర్‌కె చౌదరి సూచించారు. వీరవల్లి వాణీవిద్యానికేతన్ ఆవరణలో లయన్స్ క్లబ్ తాడిగడప సాయినగర్ ఆధ్వర్యంలో పిన్నమనేని సిద్ధార్థ వైద్య కళాశాల సహకారంతో నిర్వహించిన ఉచిత మల్టీ స్పెషాలిటీ వైద్య శిబిరాన్ని ఆదివారం ఆయన ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో లయన్స్ అధ్యక్షుడు ఎల్. ఎస్. కుమార్, కార్యదర్శి సురేష్, జోన్‌చైర్మన్ లక్ష్మి, మాజీ సర్పంచ్ నందమూరి మురళీకృష్ణప్రసాద్, గుండపనేని ఉమావరప్రసాద్ పాల్గొన్నారు.



వైద్యశిబిరాన్ని ప్రారంభిస్తున్న మాజీ గవర్నర్ ఎఆర్‌కె చౌదరి

వ్యభిచార గృహంపై పోలీసుల దాడి

గన్నవరం, అక్టోబరు 27 (ఆంధ్రజ్యోతి) : గుట్టు చప్పుడు కాకుండా వ్యభిచారం చేస్తున్న గృహంపై పోలీసులు దాడి చేసి ఆర్గనైజర్‌తో పాటు మరో ఇద్దరిని అరెస్టు చేసి కేసు నమోదు చేశారు. సీఐ శివ ప్రసాద్ తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని కేసరపల్లి శివారు వీఎస్‌పురం కాలనీ రెండవ రోడ్డులో ఎం రజనీ అద్దెకు ఉంటుంది. ఆమె కేటరింగ్ పనులకు వెళ్తుంది. ఆమెతో పాటు ఇతర ప్రాంతాల నుంచి మహిళలను, పురుషులను పిలిపించి అద్దెకు ఉండే ఇంటిలోనే వ్యభిచారం ప్రారంభించింది. గత పది రోజుల క్రితం పోలీసులకు సమాచారం వచ్చింది. రెక్కీ నిర్వహించి శనివారం రాత్రి దాడి చేయగా వైజాగ్‌కు చెందిన మహిళ, విజయవాడకు చెందిన విటుడు పట్టుబడినట్లు సీఐ తెలిపారు. కేసు నమోదు చేసినట్లు సీఐ శివ ప్రసాద్ తెలిపారు.

నేడు విద్యుత్ సరఫరా ఉండని ప్రాంతాలు

ఉంగుటూరు, అక్టోబరు 27 (ఆంధ్రజ్యోతి): ఉంగుటూరు విద్యుత్ సబ్‌స్టేషన్ పరిధిలోని తరిగొప్పల 33/11 కేవీ విద్యుత్ ఫీడర్ లైన్ల మరమ్మతుల నేపథ్యంలో మండలంలోని నాగవరప్పాడు, తుట్టగుంట, వెన్నూతల, వెల్దిపాడు, తరిగొప్పల, వేంపాడు తదితర గ్రామాల్లో సోమవారం ఉదయం 8నుంచి మధ్యా హ్నం 12 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు గుడివాడ విద్యుత్‌శాఖ ఈఈ జిబి శ్రీనివాస్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు.

ధాన్యం కొనుగోళ్ల ప్రక్రియపై అవగాహన

ఉంగుటూరు, అక్టోబరు 27 (ఆంధ్రజ్యోతి) : సార్వా (ఖరీఫ్) ధాన్యం కొనుగోలు ప్రక్రియపై కొనుగోలు కేంద్రాల ఇన్‌చార్జ్‌లు, సిబ్బంది, వీఏఏలు పూర్తి అవగాహన కలిగి వుండాలని తహసీల్దార్ జాలాది విమ లకుమారి అన్నారు. 2024-25సంవత్సరం ధాన్యం కొనుగోళ్లపై పౌరసరఫరాలశాఖ (సివిల్ సప్లయిస్)ఆధ్వర్యంలో శనివారం మండల వ్యవసాయాధికారి కార్యాలయంలో టెక్నికల్ అసిస్టెంట్లు, డేటా ఎంట్రీ ఆపరేటర్లు, సిబ్బందికి శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏఈవో బి.దుర్గానాగేశ్వరరావు, వీఏఏలు, పీపీసీ ఇన్‌చార్జ్‌లు పాల్గొన్నారు.

హనుమాన్‌జంక్షన్‌రూరల్ : ధాన్యం కొనుగోలులో రైతుకు న్యాయం జరిగేలా పారదర్శకంగా వ్యవహరిస్తూ పూర్తి మద్దతు ధర పొందేవిధంగా రైతులకు అవగాహన కల్పించాలని పౌరసరఫరాల శాఖ టెక్నికల్ అధికారి సురేష్‌బాబు సూచించారు. బాపులపాడు మండల వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో మండల వ్యాప్తంగా గల వీఏఏలకు పౌరసరఫరాలశాఖ అధికారులు, టెక్నికల్ సిబ్బంది శనివారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏవో భవాని వీఏఏలు, పీఏసీఎస్ కార్యదర్శులు, కొనుగోలు కేంద్రాల టెక్నికల్ అసిస్టెంట్లు, రైతులు పాల్గొన్నారు.

చర్చి నిర్మాణానికి ఆర్థికసాయం

ఉయ్యూరు, అక్టోబరు 27 (ఆంధ్రజ్యోతి) : కాటూరులో చర్చి నిర్మాణానికి వడ్డే బసవరాజ్యం చారిటబుల్ ట్రస్టు బాధ్యుడు వడ్డే సాయిశోభన్ రూ. 20 వేల ఆర్థికసాయం ఆదివారం అందజేశారు. టీడీపీ నాయకులు వేమూరి శ్రీనివాసరావు, కోడె హరీశ్, యుగబాబు, పాలడుగు భాస్కర్, శరత్ పాల్గొన్నారు.



కాటూరులో ఆర్థికసాయం అందజేస్తున్న టీడీపీ నాయకులు

క్లాస్ డాగ్స్







డాగ్ స్క్వాడ్‌లో ఆధారాలు పట్టిచ్చే 11 జాగిలాలు

● కొద్దినెలల క్రితం రిటైరైనవి రెండు ● డ్రగ్స్ ట్రాక్‌లో జింబో

తొమ్మిదేళ్లు దాటాక చెకప్‌లు

డాగ్ స్క్వాడ్‌లో పనిచేసే జాగిలాల రిటైర్మెంట్ కాలం తొమ్మిదేళ్లు. ఇన్నేళ్ల పాటు పనిచేసిన తర్వాత వాటిని పశువైద్యులకు చూపిస్తారు. వైద్యుల పరీక్షల తర్వాత వాటి సేవలను ఇంకా వినియోగించుకోవచ్చని ధ్రువీకరిస్తే పనిచేయిస్తారు. మరో రెండు, మూడేళ్ల పాటు వాటిని విధులకు ఉపయోగిస్తారు. అప్పుడు కఠినమైన విధులు కాకుండా చిన్న చిన్న పనులకు ఉపయోగిస్తారు. వయస్సు రీత్యా ఎలాంటి పనులు చేయలేవని నిర్ధారిస్తే స్క్వాడ్ నుంచి రిటైర్మెంట్ ఇస్తారు. వాటిని కెనైన్‌లో ఉంచి చనిపోయే వరకు ఫీడింగ్ ఇస్తారు. ఇప్పుడున్న జాగిలాల్లో జింబో, రోమియోకు రిటైర్మెంట్ వయస్సు వచ్చింది. వాటి స్థానంలోకి దింపడానికి ఇటీవల కొనుగోలు చేసిన రెండింటికి సీటీసీలో శిక్షణ ఇస్తున్నారు. డాగ్ స్క్వాడ్‌లోకి వచ్చే జాగిలాలను 4 నెలల వయస్సున్నప్పుడు కొనుగోలు చేస్తారు. వాటికి 8నెలలపాటు సీటీసీలో శిక్షణ ఇస్తారు. మొదటి 2 నెలలు ప్రేమ, ఆప్యాయతపై శిక్షణ ఇస్తారు. తర్వాత 2 నెలలు వినయ విధేయతలపై శిక్షణ ఇస్తారు. మిగిలిన 4నెలలు మాత్రం ఏ విభాగానికి వాటిని ఉపయోగించాలని భావిస్తారో వాటికి సంబంధించిన అంశాలపై శిక్షణ ఉంటుంది.

గంజాయి ఏ మూలన ఉన్న ఇట్టే గుర్తు పట్టేస్తాయి. పేలుడు పదార్థాలను పెకిలించి బయటకు లాగేస్తాయి. నేరం చేసి పారిపోయి ఎక్కడ దాక్కున్నా వారి జాడను పోలీసులకు ఇచ్చేస్తాయి. సిటీ సెక్యూరిటీ వింగ్ (సీఎస్‌డబ్ల్యూ)లో ఉన్న డాగ్ స్క్వాడ్ ప్రతిభకు గుర్తింపులివి. ఎన్టీఆర్ పోలీస్ కమిషనరేట్లోని సిటీ సెక్యూరిటీ రింగ్ ఆధీనంలో డాగ్ స్క్వాడ్ ఉంది. ఇందులో మొత్తం 11 జాగిలాలున్నాయి. వాటిలో రెండు జాగిలాలు పదేళ్లు దాటడంతో రిటైరయ్యాయి. ప్రస్తుతం 9 జాగిలాలు స్క్వాడ్‌లో పనిచేస్తున్నాయి. బాంబు డిస్పోజల్‌కు ఏడు, నేరాల్లో నిందితులను ట్రాక్ చేయడానికి ఒకటి ఉండగా మరొకటి నార్కోటిక్స్‌పై పని చేస్తోంది. తాజాగా బెంగళూరు నుంచి రెండింటిని కొనుగోలు చేశారు. వాటికి ప్రస్తుతం మంగళగిరిలోని సీటీసీ (కెనైన్ ట్రైనింగ్ సెంటర్లో) శిక్షణ ఇస్తున్నారు. డాగ్ స్క్వాడ్‌లో మొత్తం మూడు జాతుల జాగిలాలున్నాయి. గోల్డెన్ రిటీవర్ రెండు, బెల్జియం మెలనైజ్ ఒకటి, లేబర్ డార్ రిటీవర్స్ 8 ఉన్నాయి. ఇందులో లేబర్ డార్ రిటీవర్స్ జాతికి చెందిన 2 జాగిలాలు రిటైర్ అయ్యాయి. - ఆంధ్రజ్యోతి, విజయవాడ

పలుగు చూసి రోమియో పరుగులు

నంది గామలో 4 నెలల క్రితం ఒక ఇంట్లో చోరీ జరిగింది. ఘటనా స్థలంలో పోలీసులకు తాళాలు పగలగొట్టడానికి ఉపయోగించిన పలుగు తప్ప ఇతర ఆధారాలేమీ లభించలేదు. ఘటనా స్థలానికి చేరుకున్న ట్రాకర్ అక్కడున్న పలుగు వాసన చూసి పరిగెత్తుకుంటూ కొంత దూరాన ఉన్న ఒక ఇంట్లోకి వెళ్లింది. ఈ కేసులో ఉన్న చిక్కుముడిని ఆ జాగిలం విప్పింది. డాగ్ స్క్వాడ్‌లో ఉన్న ట్రాక్టర్ డాగ్ చేసిన పని ఇది. నేరాలు జరిగినప్పుడు నిందితుల కదలికలను పసిగట్టడానికి ఉపయోగించే ట్రాకర్ పేరు రోమియో. ఇప్పటివరకు 30-40 కేసుల్లో ఆధారాలను పోలీసులకు ఇచ్చింది. తొమ్మిదేళ్లుగా రోమియో ట్రాకర్ విధులను నిర్వహిస్తోంది. మరో ఏడాదిలో రిటైర్ కాబోతోంది.

భద్రతకు బిట్టు

బిట్టు.. ఇది వ్యక్తి పేరు కాదు. వీఐపీల భద్రతలో ఉన్న ఓ జాగిలం పేరు. బిట్టుతోపాటు లక్కీ, రాంబో, షీబా, లూయి, టోలీ, లియో డాగ్‌స్క్వాడ్‌లో ఉన్నాయి. వాటిని రాజ్‌భవన్, గన్నవరంలోని విమానాశ్రయంలో తనిఖీలకు ఉపయోగిస్తున్నారు. ఇవి కాకుండా వీఐపీల పర్యటనల్లో ఈ జాగిలాలను వినియోగిస్తున్నారు. అంతేగాకుండా బాంబు బెదిరింపు కాల్స్, ఇతర బెదిరింపు కాల్స్ వచ్చినప్పుడు విధ్వంసకర పదార్థాలను ఈ జాగిలాలు ఇట్టే గుర్తుపట్టేస్తాయి.



నార్కోటిక్ జింబో

మాదకద్రవ్యాలు, గంజాయి వంటి మత్తు పదార్థాలను పసిగట్టడానికి ప్రత్యేకంగా ఒక జాగిలానికి శిక్షణ ఇచ్చారు. దీనికి జింబో అని నామకరణం. తొమ్మిదేళ్లుగా ఈ జింబో నార్కోటిక్ పదార్థాలను గుర్తించడంపై పనిచేస్తోంది. కొద్దిరోజుల క్రితం కొత్తపేటలోని కేఎల్ రావు పార్కు వద్ద గంజాయి బ్యాచ్ తిరుగుతుందని సమాచారం రావడంతో పోలీసులు నిఘా పెట్టారు. ఇక్కడికి జింబోను తీసుకెళ్లిన పోలీసులు పార్కు వద్ద వదిలారు. ఇది కొంత దూరం పరిగెత్తుకుంటూ వెళ్లి ఒక యువకుడ్ని చుట్టుముట్టింది. అతడిని పోలీసులు తనిఖీ చేయగా జేబులో 50 గ్రాములు గంజాయి ప్యాకెట్ బయటపడింది. జింబోను అజిత్ సింగ్ నగర్, నున్న, కొత్తపేట పోలీస్ స్టేషన్ల పరిధిలో ఎక్కువగా తిప్పుతున్నారు.



నేడు కలెక్టరేట్‌లో వినతుల స్వీకరణ

వన్‌టౌన్, అక్టోబరు 27 (ఆంధ్రజ్యోతి): విజయవాడలోని ఎన్టీఆర్ జిల్లా కలెక్టరేట్ ఉన్న పింగళివెంకయ్య సమావేశ మందిరంలో సోమవారం ప్రజా సమస్యల పరిష్కార వేదికలో వినతులను స్వీకరిస్తున్నట్టు ఇన్‌చార్జి కలెక్టర్ డాక్టర్ నిధి మీనా ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. కలెక్టరేట్, డివిజన్, మునిసిపల్, మండల కేంద్రాల్లో అధికారులు అందుబాటులో ఉండి ఫిర్యాదులను స్వీకరిస్తారన్నారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు.

13వ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయండి

భారతీనగర్, అక్టోబరు 27 (ఆంధ్రజ్యోతి): ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఐటీఐ, డీఎల్‌టీసీ స్టాఫ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సోమవారం సున్నంబట్టీల సెంటర్‌లోని అమ్మకల్యాణ మండపంలో నిర్వహించే 13వ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని రాష్ట్ర ప్రభుత్వ ఐటీఐ, డీఎల్‌టీసీ స్టాఫ్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు పుట్టగుంట రమేష్ బాబు, ప్రధాన కార్యదర్శి కె. రత్నరాజు ఒక సంయుక్త ప్రకటనలో తెలిపారు. ఈ మహాసభలు సోమవారం ప్రారంభమై రెండు రోజులపాటు (28, 29న) నిర్వహించబతాయన్నారు. ఈసభల్లో గత ఏడాదిలో సాధించిన విజయాలను సమీక్షించుకొని, భవిష్యత్తు కార్యాచరణ రూపొందించబడతాయన్నారు. అనంతరం నూతన రాష్ట్ర సంఘం నేతలను ఎన్నుకుంటామన్నారు. ముఖ్యఅతిథులుగా స్థానిక ఎమ్మెల్యే, ఏపీఎస్‌జీజీవో రాష్ట్ర, జిల్లా నేతలు, డిపార్ట్మెంట్ ఉన్నతాధికారులు పాల్గొంటున్నారు. రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ ఐటీఐ, డీఎల్‌టీసీ సంఘం నేతలు, సభ్యులు పాల్గొని సభలను జయప్రదం చేయాలని కోరారు.

డీటీపీ కోర్సులు ప్రారంభం

భారతీనగర్, అక్టోబరు 27 (ఆంధ్రజ్యోతి): ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో రమేష్ హాస్పిటల్ సెంటర్‌లోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో డెస్క్‌టాప్ పబ్లిషింగ్ (డీటీపీ), సిగ్నేజ్ సొల్యూషన్, ఎలక్ట్రికల్ టెక్నీషియన్ కోర్సులకు సోమవారం నుంచి ఈ కోర్సులు ప్రారంభమౌతాయని జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి శ్రీనివాసరావు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కోర్సులపై ఆసక్తి గల అభ్యర్థులు వివరాలకు 9347779032, 8008742842 సంప్రదించాలన్నారు.



ఐరన్ యార్డులో ప్లాన్ విరుద్ధంగా సెట్‌బ్యాక్‌లు లేకుండా స్థలం మొత్తం గోడౌన్ నిర్మాణం

పెచ్చుమీరుతున్న అక్రమ కట్టడాలు

● ఐరన్‌యార్డులో ఇంటి ప్లాన్ తీసుకుని గోడౌన్ నిర్మాణం
● కార్పొరేషన్ ఆదాయానికి లక్షల్లో గండి

భవానీపురం-ఆంధ్రజ్యోతి: 43వ డివిజన్ ఐరన్‌యార్డులో అక్రమ కట్టడాలు యథేచ్ఛగా సాగుతున్నాయి. కోట్లలో వ్యాపారాలు చేసే యజమానులు ప్లాన్‌లకు విరుద్ధంగా గోడౌన్ల నిర్మాణాలు చేపడుతున్నారు. వీటికి ఫైర్ అధికారులు ఎన్‌వోసీలు ఎలా ఇస్తున్నారన్నది వారికే తెలియాలి. ఐరన్‌యార్డులో ఇటీవల 55వ షాపు నెంబర్ పక్కనే ఇద్దరు అసెస్‌మెంట్లు కలిపి ఇంటి ప్లాన్ తీసుకుని ముందు సెట్‌బ్యాక్‌లు ఫైర్ వాహనాలు వెళ్లే అవకాశం లేకుండా భారీ గోడౌన్ నిర్మాణం సాగుతోంది. ఐరన్‌యార్డులో ఇళ్లకు ప్లాన్‌లు తీసుకుని వాటిని కమర్షియల్ గోడౌన్లుగా నిర్మిస్తూ యథేచ్ఛగా సాగిపోతున్న వీటి వంక కన్నెత్తి చూసే అధికారే కానరావడం లేదు. ఈ వ్యవహారంలో లక్షల్లో చేతులు మారుతుండగా, కార్పొరేషన్ ఆదాయానికి బిల్డింగ్ ఇన్‌స్పెక్టర్లు, పలుకుబడి కలిగిన కొందరు వ్యక్తులు ఆమ్యామ్యాలు పంచుకుంటున్నారన్న ఆరోపణలున్నాయి. గోడౌన్ నిర్మాణాలకు తీసుకుని కింద షాపులు, పైన ఇళ్ల నిర్మాణాలు జరిగిపోయాయి. వీఎంసీ కమిషనర్ ఇటుచూస్తే అసలు వాస్తవాలు బయటపడతాయి.





ముగిసిన ఓపెన్ హౌస్


నగరంలో ఏఆర్ గ్రౌండ్స్‌లో రెండు రోజులుగా పోలీసులు నిర్వహిస్తున్న ఓపెన్ హౌస్ ఆదివారంతో ముగిసింది. ఈ సందర్భంగా ఆక్టోపస్, ట్రాఫిక్, ఎస్‌బీఆర్‌ఎఫ్, ఎస్డీఆర్‌ఎఫ్, సైబర్ క్రైమ్, సీఎస్‌డబ్ల్యు విభాగాల అధికారులు తమ ఆయుధాలను విద్యార్థులకు చూపించి వాటి పనితీరును వివరించారు.



జాతీయ స్విమ్మింగ్‌లో పతకాలను సాధించిన పారా స్విమ్మర్లను అభినందిస్తున్న శాప్ వీసీ, ఎండీ గిరిశా

35 పతకాలు సాధించిన పారా స్విమ్మర్లు

విజయవాడ స్పోర్ట్సు, అక్టోబరు 27 (ఆంధ్రజ్యోతి): గోవా వేదికగా ఇటీవల జరిగిన 24వ జాతీయ పారా స్విమ్మింగ్‌లో రాష్ట్రం తరపున పాల్గొన్న 15 మంది పారా స్విమ్మర్లు 35 పతకాలను సాధించడం అభినందనీయమని శాప్ వీసీ, ఎండీ పీఎస్ గిరిశా అన్నారు. నగరంలోని శాప్ ఎండీ కార్యాలయంలో క్రీడాకారులకు జరిగిన అభినందన సభలో క్రీడాకారులను ఎండీ అభినందించి సత్కరించారు. రాబోయే జాతీయ, అంతర్జాతీయ పోటీల్లోను మరిన్ని పతకాలను రాష్ట్రానికి సాధించి పెట్టాలని ఆయన ఆకాంక్షించారు. రాష్ట్ర పారా అసోసియేషన్ కార్యదర్శి వీ రామస్వామి పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న మాజీ ఎంపీ వరప్రసాద్.

ఏపీ ఎస్సీ, ఎస్టీ వర్కింగ్ జర్నలిస్ట్, మీడియా యజమానుల ఫోరం ప్రారంభం

వన్‌టౌన్, అక్టోబరు 27 (ఆంధ్రజ్యోతి): ఏపీ ఎస్సీ, ఎస్టీ వర్కింగ్ జర్నలిస్ట్, మీడియా యజమానుల ఫోరం ఆవిర్భావమైంది. ప్రజా పాలన, స్నేహ టీవీ, అంబేద్కర్ టీవీ చైర్మన్, రిటైర్డ్ ఐఆర్ఎస్ అధికారి, శివభాగ్యారావు, రిటైర్డ్ ఐఏఎస్ అధికారి, మాజీ ఎంపీ, వి.వరప్రసాద్ ముఖ్య అతిథులుగా తొలి సమావేశం జరిగింది. మాకినేని బసవపున్నయ్య విజ్ఞాన కేంద్రం హాల్‌లో ఆదివారం ఫోరం విస్తృతస్థాయి సమావేశం జరిగింది. రాష్ట్ర వ్యాప్తంగా ఎస్సీ, ఎస్టీ వర్కింగ్ జర్నలిస్టులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ప్రస్తుతం పత్రికా రంగంలో నెలకొన్న అనేక సమస్యలను, వాటి పరిష్కారం కోసం ఏం చేయాలన్నదానిపై చర్చించారు. ఈ సందర్భంగా ఎస్సీ, ఎస్టీ వర్కింగ్ జర్నలిస్టులకు ఫోరం ఏం చేయాలనే దానిపై సుదీర్ఘ హామీల పత్రాన్ని విడుదల చేశారు. అనంతరం హెల్పింగ్ హ్యాండ్స్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం నిర్వహించారు.

ఇంద్రకీలాద్రిపై భక్తుల రద్దీ



వన్‌టౌన్, అక్టోబరు 27 (ఆంధ్రజ్యోతి): ఇంద్రకీలాద్రిపై కొలువైన కనకదుర్గమ్మ దర్శనానికి ఆదివారం పెద్ద సంఖ్యలో భక్తులు తరలి వచ్చారు. వివిధ ప్రాంతాల నుంచి భక్తులు అమ్మవారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకునేందుకు కుటుంబాలతో సహా తరలివచ్చారు. కొందరు అమ్మవారికి తలనీలాలు ఇచ్చి, కృష్ణానదిలో పవిత్ర స్నానాలు చేసి అమ్మవారి దర్శనానికి కొండపైకి చేరుకుని కనకదుర్గమ్మ కరుణ కోరుతూ ఆర్తితో దర్శించుకున్నారు. కొంతమంది భక్తులు పొంగళ్లు సమర్పించారు. వివిధ ఆర్జిత సేవల్లో భక్తులు పాల్గొన్నారు. అమ్మవారి దర్శనం శీఘ్రంగా జరిగేందుకు ఈవో రామారావు, సిబ్బంది ముందస్తు ప్రణాళిక ప్రకారం క్యూలైన్లలో భక్తులను నియంత్రించారు. క్యూలైన్లలో పరిస్థితిని, భక్తుల రాకపోకలను ఈవో, అధికారులు సందర్శించి తగు సూచనలతో రద్దీని క్రమబద్ధీకరించారు. క్యూలైన్లలో అనుసరించాల్సిన విధివిధానాలపై సిబ్బందికి ఈవో సూచనలు చేశారు. అనధికార దర్శనాల కట్టడిపై సిబ్బందికి ఆదేశాలు జారీ చేశారు.

దుర్గమ్మకు ఫ్యాన్సీ నెక్లెస్ కానుక

విజయవాడ మొగల్రాజపురానికి చెందిన మురిగిపూడి వెంకటేశ్వరరావు తమ కుటుంబ సభ్యులు అమ్మవారి అలంకరణ నిమిత్తం 22.5 గ్రాముల బంగారు ఫ్యాన్సీ నెక్లెస్‌ను కానుకగా అందజేశారు. ఆదివారం ఆలయానికి విచ్చేసిన వెంకటేశ్వరరావు కుటుంబ సభ్యులు ఈవో రామారావును కలిసి దేవస్థానానికి కానుకను అందచేశారు. అమ్మవారి దర్శనానంతరం వారికి ఆశీర్వచనం, శేషవస్త్రం, ప్రసాదం, చిత్రపటం అందజేశారు.

దుర్గమ్మ సన్నిధిలో ఆర్థికశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ

కొండపై కొలువైన దుర్గమ్మను ఆదివారం రాష్ట్ర ఆర్థిక శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ పీయూష్ కుమార్ కుటుంబ సభ్యులతో కలిసి దర్శించుకున్నారు. వారికి అధికారులు ఆలయ మర్యాదలు అందజేశారు. అమ్మవారి దర్శనానంతరం అధికారులు, అర్చకులు వారికి ప్రసాదం, శేషవస్త్రం, అమ్మవారి చిత్రపటం అందజేయగా వేదపండితులు ఆశీస్సులందజేశారు.



పీయూష్ కుమార్‌కు చిత్రపటం అందజేస్తున్న అర్చకులు



హోటల్‌లో తనిఖీలు చేస్తున్న బాంబ్ డిస్పోజల్ స్క్వాడ్, కృష్ణలంక పోలీసులు

ప్రముఖ హోటల్‌కు బెదిరింపు

● తనిఖీలు చేసిన బాంబ్ డిస్పోజల్ స్క్వాడ్, కృష్ణలంక పోలీసులు

వన్‌టౌన్, అక్టోబరు 27 (ఆంధ్రజ్యోతి): బందరు రోడ్డులోని ఓ ప్రముఖ హోటల్‌కు గుర్తు తెలియని వ్యక్తులు మెయిల్‌లో బెదిరించారు. సమాచారం తెలుసుకున్న బాంబ్ డిస్పోజల్ స్క్వాడ్, కృష్ణలంక పోలీసులు హుటాహుటిన హోటల్‌కు చేరుకుని నిర్వాహకులను వివరాలు అడిగి తెలుసుకుని తనిఖీలు చేశారు. మెయిల్ అవాస్తమని తెలియటంతో అధికారులు, హోటల్ నిర్వాహకులు ఊపిరి పీల్చుకున్నారు. జయవాడలోని బందరురోడ్డులో ఉన్న ప్రముఖ హోటల్ వివంతకు తెల్లవారుజామున గుర్తుతెలియని వ్యక్తులు మెయిల్ పంపించారు. ఇటీవల తమిళనాడులో ఓ వర్గానికి చెందిన తీవ్రవాది సిద్ధిఖ్‌ను అక్కడి పోలీసులు అరెస్టు చేశారు. ఆ వర్గానికి చెందిన తీవ్రవాదులు దాడులకు పాల్పడే అవకాశం ఉంది కాబట్టి హోటల్ రూమ్‌లను వెంటనే ఖాళీ చేయాలని మెయిల్‌లో పేర్కొన్నారు. హోటల్ ఉద్యోగులు ఈ విషయాన్ని నిర్వాహకులకు తెలియపరిచి కృష్ణలంక పోలీసులకు ఫిర్యాదు చేశారు. సౌత్ ఏసీపీ యు.బంగార్రాజు, కృష్ణలంక సీఐ నాగరాజు, బాంబ్ డిస్పోజల్ స్క్వాడ్ హుటాహుటిన హోటల్‌కు చేరుకుని సిబ్బందిని వివరాలను అడిగి తెలుసుకుని తనిఖీలు నిర్వహించారు. గుర్తు తెలియని వ్యక్తులు పంపిన మెయిల్ నిజం కాకపోవటంతో పోలీసు అధికారులు, హోటల్ నిర్వాహకులు ఊపిరి పీల్చుకున్నారు.

ఎలాంటి ఫోన్ కాల్, మెయిల్ అయినా స్పందిస్తాం: సౌత్ ఏసీపీ

గుర్తు తెలియని వ్యక్తులు చేసే ఎలాంటి ఫోన్ కాల్‌కు అయినా, పంపించే మెయిల్‌కు అయినా వెంటనే స్పందిస్తామని సౌత్ ఏసీపీ యు. బంగార్రాజు తెలిపారు. వివంత హోటల్‌కు గుర్తు తెలియని వ్యక్తులు పంపించిన మెయిల్‌పై ఆయన స్పందించారు. ఇటీవల కొందరు గుర్తు తెలియని వ్యక్తులు ప్రముఖ హోటళ్లకు, వ్యక్తులకు మెయిల్స్, బెదిరింపు కాల్స్ పంపుతున్నారని, ఇటీవల తిరుపతిలోనూ పోలీసు కేసు నమోదయిందన్నారు. తామెలాంటి ఫోన్ కాల్, మెయిల్‌కు అయినా వెంటనే స్పందించి తగిన భద్రతా చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఎవరికైనా రాంగ్ కాల్స్, మెయిల్స్ వస్తే పోలీసు అధికారులకు వెంటనే సమాచారం అందించాలని సూచించారు.





రానున్న దీపావళిని వైభవంగా జరుపుకొనేందుకు జిల్లాలోని ప్రజలు ఉత్సాహంగా ఎదురు చూస్తున్నారు. దీపావళి అంటే మోతమోగించే టపాసులు ఉండాల్సిందే. విజయవాడ నగర శివారు పెనమలూరు మండలం, కానూరు గ్రామంలో దీపావళి టపాసుల అమ్మకపు స్టాళ్లను ఏర్పాటు చేశారు.

బ్రాయిలర్ ధరలు

అమరావతి (రూ.లలో)

బ్రాయిలర్ బర్డ్	125,134, 145
చికెన్ విత్ స్కిన్	240
చికెన్ స్కిన్‌లెస్	250

నెక్ కోడిగుడ్డు ధర (100)

విజయవాడ జోన్ రైతు ధర రూ.545

కొండాలమ్మ ఆలయానికి పోటెత్తిన భక్తులు

గుడ్లవల్లేరు, అక్టోబరు 27(ఆంధ్రజ్యోతి): వేమవరం కొండాలమ్మ ఆలయానికి ఆదివారం భక్తులు పోటెత్తారు. 25,000 మంది భక్తులు అమ్మవారిని దర్శించుకున్నారని ఆలయ ఈవో ఎ.కొండలరావు తెలిపారు. మహిళలు పొంగళ్లు సమర్పిం చారు. అమ్మవారిని గుడివాడ రూరల్ సీఐ సోమేశ్వరరావు దర్శించుకున్నారు.

నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు..

పామర్రు, అక్టోబరు 27(ఆంధ్రజ్యోతి): బాణాసంచా విక్రయాలకు అనుమతి పొందిన దుకాణదారులు ప్రభుత్వం నిర్దేశించిన ప్రాంతంలోనే విక్రయాలు జరపాలని ఎస్సై సీహెచ్ అవినాశ్ ఆదేశించారు. చల్లపల్లి రోడ్డులోని జగపతినగర్‌లో దుకాణదారులకు కేటాయించిన స్థలాన్ని ఆదివారం పరిశీలించారు. నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు.

బైక్ ఢీకొని టైలర్ మృతి

● గోపువానిపాలెం వద్ద రోడ్డు దాటుతుండగా ఘటన

పమిడిముక్కల, అక్టోబరు 27(ఆంధ్రజ్యోతి): విజయవాడ-మచిలీపట్నం జాతీయ రహదారిపై గోపువానిపాలెం రోడ్డు వద్ద శనివారం రాత్రి మోటార్ సైకిల్ ఢీకొని టైలర్ మృతి చెందాడు. పమిడిముక్కల పోలీసుల వివరాల ప్రకారం.. ఉయ్యూరు మండలం సాయిపురానికి చెందిన కత్తివెంటి శ్రీనివాసరావు(51) తోట్లవల్లూరు మండలం వల్లూరుపాలెంలో టైలరింగ్ చేస్తుంటాడు. పనిముగించుకుని వల్లూరుపాలెం నుంచి ఇంటికి వస్తూ గోపువానిపాలెంవద్ద జాతీయ రహదారి దాటుతుండగా గుడ్లవల్లేరుకు చెందిన యువకులు వి.సాయికృష్ణ, జోజిబాబు విజయవాడ వైపు నుంచి పామర్రు వైపు బైక్‌పై వస్తూ శ్రీనివాసరావును ఢీకొన్నారు. శ్రీనివాసరావు అక్కడికక్కడే మృతి చెందాడు. సాయికృష్ణ, జోజిబాబు గాయాలతో విజయవాడ వైద్య శాలలో చికిత్స పొందుతున్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు పోలీసులు తెలిపారు.

రేపు జాబ్, అప్రంటీస్ మేళా

గుడ్లవల్లేరు, అక్టోబరు 27(ఆంధ్రజ్యోతి): గుడ్లవల్లేరు ఐటీఐ కళాశాలలో జాబ్, అప్రంటీస్ మేళాను మంగళవారం ఉదయం నిర్వహిస్తామని కళాశాల ప్రిన్సిపాల్ భగవాన్ తెలిపారు. 2019 నుంచి 2024 మధ్య ఐటీఐ, ఇంటర్, డిప్లమో, డిగ్రీ పూర్తి చేసి నిరుద్యోగులుగా ఉన్న వారు జాబ్, అప్రంటీస్ మేళాలో పాల్గొని అవకాశాలను అందిపుచ్చుకోవాలని భగవాన్ సూచించారు. ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు ఎన్‌సీఎఫ్ అండ్ వీడీఎస్ ఐటీఐ కళాశాలలో మేళా నిర్వహిస్తారని తమ సర్టిఫికెట్లతో అభ్యర్థులు హాజరుకావాలని ఆయన సూచించారు.

నేడు సినీనటి సూర్యకాంతం శతజయంతి సభ

గుడివాడ, అక్టోబరు 27 (ఆంధ్రజ్యోతి): సినీనటి సూర్యకాంతం శతజయంతి సందర్భంగా విశ్వబ్రాహ్మణ రాష్ట్ర సేవా సంఘం ఆధ్వర్యంలో పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి దేవస్థాన ప్రాంగణంలో సోమవారం శతజయంతి సభ నిర్వహిస్తున్నట్లు సంఘం గౌరవాధ్యక్షుడు భవిరి శంకరనాథ్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. సూర్యకాంతం అభిమానులు, కళాకారులు హాజరై కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ఆయన పిలుపునిచ్చారు.



అడుసుమిల్లి రవికిరణ్‌ను అభినందిస్తున్న మంత్రి నారా లోకేశ్

రవికిరణ్‌కు అభినందన

గుడ్లవల్లేరు, అక్టోబరు 27(ఆంధ్రజ్యోతి) : 2024 ఎన్నికల ముందు టీడీపీ, కూటమి పార్టీల గెలుపు కోసం తన యూట్యూబ్ చానల్ ద్వారా కృషి చేసి, కూటమి ప్రభుత్వం రావాల్సిన ఆవశ్యకతను ప్రజలకు వివరించిన టీడీపీ మండల సీనియర్ నాయకుడు అడుసుమిల్లి రామ్మోహనరావు (చంద్రాల చిట్టిబాబు) కుమారుడు రవికిరణ్‌ను మంత్రి నారా లోకేశ్ అభినందించారు. ఆదివారం లోకేశ్‌ను శాన్‌ఫ్రాన్స్‌కోలో రవికిరణ్ కలిశారు. పార్టీ కష్టకాలంలో రవికిరణ్ చేసిన సేవలు ప్రశంసనీయమని లోకేశ్ అన్నారు.

తోట్లవల్లూరు ఎమ్మార్పీఎస్ మండల కార్యవర్గం

తోట్లవల్లూరు, అక్టోబరు 27(ఆంధ్రజ్యోతి): ఎమ్మార్పీఎస్ మండల నూతన కార్యవర్గం ఆదివారం ఏర్పడింది. తోట్లవల్లూరులో పేటేటి ప్రభాకర్ మాదిగ అధ్యక్షతన ఏర్పాటైన ఎమ్మార్పీఎస్ కార్యకర్తల సమావేశంలో మండల శాఖ అధ్యక్షుడిగా ఇంటూరి భాను మాదిగ, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా నందేటి నిరీక్షణరావు, అధికార ప్రతినిధిగా జుజ్జువరపు పవన్, ఉపాధ్యక్షుడిగా చలపాటి వంశీ కిరణ్, ప్రధాన కార్యదర్శిగా వల్లూరు శివకుమార్, కార్యదర్శులుగా కారుమూరి రవీంద్ర, వల్లూరు వంశీ, కలపాల అర్జునరావు, కోశాధికారిగా కొల్లూరి నాగార్జునను ఎన్నుకున్నారు. నవంబరు 1న విజయవాడలో నిర్వహించే ఎమ్మార్పీఎస్ సదస్సును జయప్రదం చేసేందుకు నూతన కమిటీ కృషి చేయాలని ప్రభాకర్ సూచించారు.

ఆటోమొబైల్ వర్కర్స్ యూనియన్

నాయకులకు సత్కారం

గుడివాడ, అక్టోబరు 27(ఆంధ్రజ్యోతి): విజయవాడలో ఆదివారం నిర్వహించిన ఆంధ్ర మోటార్ మర్చంట్స్ అసోసియేషన్ 60వ వజ్రోత్సవ వేడుకల్లో సీఐటీయూ అనుబంధ ది కృష్ణాజిల్లా ఇండస్ట్రియల్ అండ్ ఆటోమొబైల్ వర్కర్స్ యూనియన్ జీ 1560 గుడివాడశాఖ నాయకులను నిర్వాహకులు సత్కరించారు. అధ్యక్షుడు అబ్దుల్ హమీద్, అబ్దుల్ ఖుద్దూస్, టి.లక్ష్మణరావు గౌరవాన్ని పొందారు.

తుప్పుపట్టి పోతున్నాయ్!

● నాలుగేళ్ల నుంచి నిరుపయోగంగా శిక్షణ యంత్రాలు
● పామర్రు మహిళా సాధికార భవనంలో ఓ మూలన పడేసిన వైనం
● వినియోగంలోకి తెచ్చి వృత్తి శిక్షణ ప్రారంభించాలని కోరుతున్న మహిళలు

(ఆంధ్రజ్యోతి-పామర్రు)

గ్రామీణ మహిళల కుటుంబ జీవన ప్రమాణాలను మెరుగుపరిచేందుకు, వారికి వివిధ వృత్తుల్లో శిక్షణ నిచ్చేందుకు 2019లో టీడీపీ ప్రభుత్వ హయాంలో జిల్లా వ్యాప్తంగా ప్రతి మండలానికి మహిళా సాధికార భవనాన్ని రూ.10 లక్షలతో నిర్మించారు. ఆ భవనాల్లో మహిళలకు శిక్షణ ఇచ్చేందుకు లక్షలాది రూపాయల విలువైన వృత్తి శిక్షణ యంత్ర పరికరాలను ప్రభుత్వమే సమకూర్చింది. మూడు నెలల పాటు మహిళలకు శిక్షణ తరగతులు నిర్వహించే బాధ్యతలను మండల అధికారులకు అప్పజెప్పింది. నియోజకవర్గ కేంద్రమైన పామర్రు ఎంపీడీవో కార్యాలయంపైన నిర్మించిన సాధికార భవనాన్ని 2019 జూలై 2న అప్పటి జడ్పీ చైర్‌పర్సన్ గద్దె అనురాధ ప్రారంభించారు. ప్రారంభించి నాలుగేళ్లు దాటినా ఇప్పటివరకు పదిమందికి కూడా శిక్షణ అందించలేదు. అధికారులు పట్టించుకోకపోవడంతో విలువైన యంత్ర సామాగ్రి తుప్పు పట్టిపోతోంది. విలువైన శిక్షణ యంత్రాలను వినియోగంలోకి తెచ్చి మండలంలో మహిళా సాధికారతకు అధికారులు నడుంబిగించాలని ప్రజలు కోరుతున్నారు.



ఏళ్ల తరబడి వినియోగించకుండా మూలన పడేసిన యంత్ర పరికరాలు



నిరుపయోగంగా ఉన్న భవనం



తుప్పు పడుతున్న విస్తరాకుల తయారీ యంత్రం

భవనాన్ని వినియోగంలోకి తెస్తాం



నా దృష్టికి ఈ విషయం ఇప్పుడే వచ్చింది. దీనిపై అధికారులతో మాట్లాడతా, మహిళా సాధికారిత భవనాన్ని వినియోగంలోకి తెస్తాం. వృత్తి శిక్షణ ప్రారంభించి నిరుద్యోగ యువతకు న్యాయం చేస్తాం.

-ఎంపీపీ దాసరి అశోక్ కుమార్

జ్యూట్ బ్యాగుల తయారీ..



ప్రభుత్వం తరఫున శిక్షణ ఇస్తే పర్యావరణ పరిరక్షణకు దోహదపడే జ్యూట్ బ్యాగుల తయారీ నేర్చుకోవాలని ఉంది. వేరే ప్రాంతాలకు వెళ్లేందుకు ఇంట్లో అనుమతించరు. పామర్రులో శిక్షణ ఇస్తే, నేర్చుకునేందుకు నాతో పాటు మరో ఇద్దరు సిద్ధంగా ఉన్నారు.

- వరలక్ష్మి, పామర్రు

వృత్తి శిక్షణకు అవకాశమివ్వండి



ఇంటర్మీడియట్ చదువుకున్నా. ఇంట్లో ఖాళీగా ఉండకుండా స్వయం ఉపాధి కోసం వృత్తి శిక్షణ తీసుకోవాలనుకుంటున్నా. కుటుంబానికి ఆర్థికంగా అండగా ఉండాలనుకుంటున్నా. ప్రభుత్వం శిక్షణ ఇప్పించి, ఉపాధికి అవకాశం కల్పించాలి.

- పద్మ, పామర్రు



ఓటు నమోదుపై అవగాహన కల్పిస్తున్న ఎమ్మెల్యే వర్ల కుమార్‌రాజా

పట్టభద్రులు ఓటు నమోదు చేసుకోవాలి

● ఎమ్మెల్యే వర్ల కుమార్‌రాజా పిలుపు

పామర్రు, అక్టోబరు 27(ఆంధ్రజ్యోతి): 'పట్టభద్రులు తమ ఓటు హక్కును విధిగా నమోదు చేసుకోవాలి. నిరుద్యోగుల సంక్షేమం కోసం పాటుపడుతున్న టీడీపీ కూటమి అభ్యర్థి ఆలపాటి రాజేంద్రప్రసాద్‌ను గెలిపించాలి.' అని ఎమ్మెల్యే వర్లకుమార్ రాజా పిలుపునిచ్చారు. పార్టీ కార్యాలయంలో ఆదివారం గ్రాడ్యుయేట్ ఓటర్లలో అవగాహన కల్పించడం కోసం ఏర్పాటు చేసిన హెల్ప్‌డెస్క్‌ను ఆయన ప్రారంభించారు. నవంబరు 6లోపు గ్రాడ్యుయేట్లు ఓటుహక్కును నమోదు చేసుకోవాలని ఎమ్మెల్యే సూచించారు. తెలుగురైతు జిల్లా ప్రధాన కార్యదర్శి వల్లూరిపల్లి గణేష్, దాలిపర్తి ప్రసాద్, కేదరాశిపల్లి శ్రీనివాసరావు, చాట్ల రమేష్, పానుగంటి సందీప్ పాల్గొన్నారు.

బీసీ హాస్టల్ ఆకస్మిక తనిఖీ

పెదపారుపూడి : కష్టపడి చదివితే ఉన్నత శిఖరాలను అధిరోహిస్తారని ఎమ్మెల్యే వర్ల కుమార్ రాజా పేర్కొన్నారు. పెదపా రుపూడిలో బీసీ వెల్ఫేర్ హాస్టల్‌ను శనివారం రాత్రి ఆయన ఆకస్మిక తనిఖీ చేశారు. మెనూ, పరిశుభ్రత, తాగునీటిపై వార్డెన్‌ను అడిగి తెలుసుకున్నారు. మండల పరిషత్తు రోడ్డును ఎస్సీ కాలనీలో కలపాలని సర్పంచ్, గ్రామస్థులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకొ చ్చారు. సర్పంచ్ చప్పిడి సమీరా, కిషోర్, ఉపసర్పంచ్ గాంధీ, వాసుపలి ఏసుపాదం, మేడేపల్లి రవి, కాటన్ రాజు పాల్గొన్నారు.

వైభవంగా గంగానమ్మ ఆలయ పునఃప్రతిష్ఠ

తోట్లవల్లూరు : వల్లూరుపాలెం దళితవాడలో ఆదివారం గంగానమ్మ గుడి పునఃప్రతిష్ఠోత్సవం వైభవోపేతంగా జరిగింది. నూతన ఆలయం, గంగానమ్మ, పోతురాజుల విగ్రహాల ప్రతిష్ఠకు భక్తులు భారీగా హాజరయ్యారు. ఎమ్మెల్యే వర్ల కుమార్ రాజా, టీడీపీ మండల అధ్యక్షుడు వీరపనేని శివరామ్‌ప్రసాద్, చింతపల్లి వెంకటేశ్వరరావు, మాజీ ఎమ్మెల్యే కైలే అనిల్‌కుమార్ హాజరయ్యారు.

గూడపాడు బీసీ కాలనీలో..

కూచిపూడి : మొవ్వ మండలం గూడపాడు బీసీ కాలనీలో నూతనంగా నిర్మించిన కోదండ రామాలయంలో ఆదివారం విగ్రహ ప్రతిష్ఠా కార్యక్రమాన్ని వైభవంగా నిర్వహించారు. ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే వర్ల కుమార్‌రాజా, జనసేన నియోజకవర్గ సమన్వయకర్త తాడిశెట్టి నరేష్, సర్పంచ్ తాతా ఉగాదిలక్ష్మి దంపతులు విచ్చేశారు.

తెలుగు సాహిత్యంలో ఆరుద్రది చెరగని ముద్ర

గుడివాడ, అక్టోబరు 27(ఆంధ్రజ్యోతి): తెలుగు సాహిత్యంలో ఆరుద్రది చెరగని ముద్ర అని సాహితీ స్రవంతి రాష్ట్ర అధ్యక్షుడు కంగారు మోహన్ అన్నారు. ఆదివారం ఏజీకే మున్సిపల్ ఉన్నత పాఠశాలలో సాహితీమిత్రులు, సాహితీ స్రవంతి సంస్థల సంయుక్త ఆధ్వర్యంలో సాహితీ స్రవంతి పట్టణాధ్యక్షుడు లంకా సురేంద్ర అధ్యక్షతన మహాకవి, భాషా పరిశోధకుడు, సినీకవి ఆరుద్ర శత జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. తొలుత ఆరుద్ర చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆరుద్ర రచించిన సినీ గేయాలను గాయకులు పసుపులేటి శ్రీనివాస్, గొల్లేరు శ్రీనివాస్, శ్రీనివాస చక్రవర్తి, రూప ఆలపించారు. ఆరుద్ర జీవితం సాహిత్యంపై నిర్వహించిన వ్యాసరచన పోటీల్లో విజేతలకు బహుమతులను అందజేశారు.

గ్రామాల అభివృద్ధే ప్రభుత్వ ధ్యేయం

మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వరరావు

గుడ్లవల్లేరు, అక్టోబరు 27(ఆంధ్రజ్యోతి): గ్రామాల అభివద్దే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తోందని, పల్లెపండుగలో భాగంగా శరవేగంతో అభివృద్ధి పనులు నిర్వహిస్తోందని మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వరరావు అన్నారు. మండలంలోని రెడ్డిపాలెం, గాదేపూడి, ఉలవలపూడి, వేమవరం గ్రామాల్లో రూ.69 లక్షలతో రహదారుల నిర్మాణ పనులకు ఆదివారం ఆయన శంకుస్థాపన చేశారు. గుడివాడ నియోజకవర్గం 20 ఏళ్లుగా అభివృద్ధికి దూరమైందన్నారు. ఎమ్మెల్యే వెనిగండ్ల రాము క్షేత్రస్థాయి సమస్యలు తెలుసుకుని, అన్ని రంగాల అభివృద్ధికి కృషి చేస్తున్నారని తెలిపారు. ఎయిర్‌పోర్టు అభివృద్ధి కమిటీ డైరెక్టరు తులసి, జగన్మోహనరావు, జనసేన నియోజకవర్గ ఇన్‌చార్జ్ బూరగడ్డ శ్రీకాంత్, ఎ.రామ్మోహనరావు, పొట్లూరి రవికుమార్, పామర్తి రామయ్య పాల్గొన్నారు.



రెడ్డిపాలెంలో రోడ్ల నిర్మాణానికి శంకుస్థాపన చేస్తున్న రావి వెంకటేశ్వరరావు, తులసి తదితరులు



జనసేనలో చేరిన మహిళలకు కండువాలు కప్పుతున్న బూరగడ్డ శ్రీకాంత్

50 మంది జనసేనలో చేరిక

గుడివాడ, అక్టోబరు 27(ఆంధ్రజ్యోతి): ప్రజల్లో పార్టీ పట్ల, ఉపముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ పట్ల పెరుగుతున్న విశ్వాసానికి జనసేనలో చేరికలు సంకేతమని ఆ పార్టీ గుడివాడ నియోజకవర్గ ఇన్‌చార్జ్ బూరగడ్డ శ్రీకాంత్ అన్నారు. ఆదివారం అంజనేయపేటలోని నియోజకవర్గ కార్యాలయంలో శ్రీకాంత్ సమక్షంలో శ్రీకాళహస్తికాలనీకి చెందిన కొమరాజు మణికుమార్ ఆధ్వర్యంలో 50మంది మహిళలు పార్టీలో చేరారు. వారికి బూరగడ్డ పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. పల్లెపండుగ కార్యక్రమంతో గ్రామాల్లో అభివృద్ధికి పవన్ బాటలు వేశారన్నారు. సంక్రాంతి నాటికి గ్రామాలో మరింత అభివృద్ధి జరుగుతుందని, అవినీతికి తావులేకుండా అభివృద్ధి పనులు జరుగుతాయని శ్రీకాంత్ తెలిపారు. నాయకులు మజ్జి శ్రీనివాసరావు, ఇంటూరి గజేంద్ర, సాయన రాజేష్, బట్టు రవికిరణ్, వేమూరి త్రినాథ్, జబీఖాన్, వినోద్, సాయికృష్ణ, బుడమ రాజు, వాసా నవీన్, షేక్ మీరా షరీఫ్, దుర్గారావు పాల్గొన్నారు.

ఏఎన్ఆర్ కళాశాల

పూర్వ విద్యార్థి సంఘ కార్యవర్గం ఏకగ్రీవం

గుడివాడ, అక్టోబరు 27(ఆంధ్రజ్యోతి): అక్కినేని నాగేశ్వరరావు కళాశాల పూర్వ విద్యార్థి సంఘం 2024-26 సంవత్సరానికి అధ్యక్షుడిగా కొడాలి వెంకటేశ్వరరావు, కార్యదర్శిగా డాక్టర్ ఎస్.కృష్ణమోహన్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఆదివారం కళాశాల ఆవరణలో కళాశాల పూర్వ విద్యార్థి సంఘం సర్వసభ్య సమావేశం నిర్వహించారు. సంఘం గౌరవ చైర్మన్‌గా డాక్టర్ యార్లగడ్డ లక్ష్మీప్రసాద్, ఉపాధ్యక్షులుగా డాక్టర్ బి.శ్యామ్ కుమార్, కోశాధికారిగా కె.శ్రీనివాసరావు, సంయుక్త కార్యదర్శులుగా ఎల్ఆర్‌కే ప్రసాద్, కె.వెంకటేశ్వర్లు, కార్యవర్గ సభ్యులుగా పి.కృష్ణప్రసాద్, ఎం.నారాయణ ప్రసాద్, ఎ.పరంధామరావు, ఎం.రాఘవేంద్రప్రసాద్, కె.రంగప్రసాద్, డీఆర్‌బీ ప్రసాద్, వల్లభనేని కిషోర్ ఎంపికయ్యారు. ఎక్స్ అఫిషియో సభ్యుడిగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పీజేఎస్ కుమార్ వ్యవహరిస్తారు. కళాశాల పాలకవర్గ కార్యదర్శి కేఎస్ అప్పారావు ఎన్నికల అధికారిగా వ్యవహరించారు.



ఏఎన్ఆర్ కళాశాల పూర్వ విద్యార్థి సంఘ నూతన కార్యవర్గం

ఉపాధి కూలీలకు 200 పనిదినాలు కల్పించాలి

● సీపీఎం మహాసభ డిమాండ్

కూచిపూడి, అక్టోబరు 27 (ఆంధ్రజ్యోతి): ఉపాధి కూలీలకు 200 పనిదినాలు కల్పించాలని సీపీఎం మహాసభ డిమాండ్ చేసింది. మొవ్వ మండలం వేములమడలో ఆదివారం 8వ మహాసభ నిర్వహించారు. ముఖ్య అతిథిగా సీపీఎం జిల్లా కార్యదర్శి వై.నరసింహారావు విచ్చేశారు. 'బార్లపూడి, పాలంకిపాడు దళితవాడల ప్రజలకు ప్రత్యేకంగా స్మశానాలు కేటాయించాలి. ఆక్రమణల చెరలో ఉన్న దళిత స్మశానాలను విడగొట్టాలి. కాజ, నిడుమోలు గ్రామాల్లో రైతు బజార్లు ఏర్పాటు చేయాలి. మండలంలోని మేజర్, మైనర్ డ్రెయిన్లలో తూటుకాడ, గుర్రపు డెక్క తొలగించాలి. రేషన్ షాపుల ద్వారా 16 రకాల నిత్యావసర వస్తువులను పంపిణీ చేయాలి. ఐలూరు కృష్ణానది జలాలు ప్రతీ గ్రామానికి ఇవ్వాలి. మండలంలోని ఎస్సీ, బీసీ బాలబాలికల ప్రభుత్వ వసతిగృహాల్లో సౌకర్యాలు మెరుగుపర్చాలి.' అని సమావేశంలో తీర్మానించారు. చినముత్తేవి, కాజ గ్రామాల్లో అయినంపూడి డ్రెయిన్‌పై నిర్మించిన ఇనుప వంతెనలు పటిష్టపర్చాలని, బందరు నుంచి ఆర్టీసీ బస్సులు పునరుద్ధరించాలని తదితర 18 డిమాండ్లను తీర్మానం చేశారు. పార్టీ నాయకులు మద్దుల బసవరావు, చేబ్రోలు బసవపూర్ణ, శీలం నారాయణరావు పాల్గొన్నారు.



సీపీఎం మహాసభలో మాట్లాడుతున్న జిల్లా కార్యదర్శి నరసింహారావు

మచిలీపట్నం
• మచిలీపట్నం • పెడన • అవనిగడ్డ
ఆంధ్రజ్యోతి 9
సోమవారం
28 అక్టోబరు 2024
www.andhrajyothy.com

బ్రాయిలర్ ధరలు

అమరావతి	(రూ.లలో)
బ్రాయిలర్ బర్డ్	125, 134, 145
చికెన్ విత్ స్కిన్	240
చికెన్ స్కిన్‌లెస్	250

నెక్ కోడిగుడ్డు ధర (100)
విజయవాడ జోన్ రైతు ధర రూ.545

సీఎం సహాయనిధికి రూ.5 లక్షల విరాళం


చంద్రబాబుకు చెక్కు అందజేస్తున్న నేతలు

మచిలీపట్నం టౌన్, అక్టోబరు 27 (ఆంధ్రజ్యోతి) : వరద బాధితుల సహాయార్థం మచిలీపట్నం ఇమిటేషన్ జ్యూయలరీ అసోసియేషన్ ప్రతినిధులు రూ. 5 లక్షలను సీఎం చంద్రబాబునాయుడుకు అందజేశారు. అసోసియేషన్ గౌరవాధ్యక్షుడు చలమలశెట్టి నరసింహారావు, అధ్యక్షుడు పి.వి.సుబ్బారావు, ఎండీ వరప్రసాదరావు, కోశాధికారి ఎన్.వి.సుబ్బారావు, జాయింట్ సెక్రటరీ రహ్మతుల్లా బేగ్, ఉమామహేశ్వరరావు, రాజా, బాబాప్రసాద్ పాల్గొన్నారు.


బుసక మేట సమస్యను బుద్ధప్రసాద్‌కు వివరిస్తున్న పాపవినాశనం రైతులు

బుసక మేట తొలగింపునకు అనుమతులివ్వాలి

ఘంటసాల, అక్టోబరు 27 (ఆంధ్రజ్యోతి) : ఇటీవల కృష్ణానదికి వచ్చిన వరదల వల్ల పొలాల్లో బుసక మేటలు వేయటంతో పంటలు కోల్పోయామని, బుసక మేటలు తొలగించుకునేలా అనుమతులు ఇప్పించాలని ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్‌ను పాపవినాశనం గ్రామస్థులు కోరారు. మాజీ సర్పంచ్ మునిపల్లి బుజ్జి తల్లి మరియమ్మ మృతి చెందగా, ఆమె కుటుంబసభ్యులను బుద్ధప్రసాద్ పరామర్శించారు. ఎమ్మెల్యే గ్రామానికి వచ్చారన్న విషయం తెలుసుకున్న కొంత మంది గ్రామస్థులు సమస్యలను ఆయనకు వివరించారు. టీడీపీ నేతలు తుమ్మల చౌదరిబాబు, గుత్తికొండ వరప్రసాద్, కుంపటి చిట్టిబాబు పాల్గొన్నారు.


అగ్నిబాధిత కుటుంబానికి నగదు అందజేస్తున్న జనసేన నాయకులు

అగ్నిబాధిత కుటుంబానికి జనసేన చేయూత

కోడూరు, అక్టోబరు 27 (ఆంధ్రజ్యోతి) : నక్కవానిదారి గ్రామంలో అగ్నిబాధిత పచ్చా వీరబాబు కుటుంబానికి జనసేన పార్టీ నేతలు చేయూత అందించారు. జరుగవానిపాలెం, లింగారెడ్డిపాలెం, నక్కవానిదారి, కోడూరు గ్రామాలకు గ్రామాలకు చెందిన జనసేన నేతలు ఒక్కొక్కరు రూ.10 వేలు చొప్పున సేకరించి మొత్తం 40 వేలను అగ్నిబాధిత కుటుంబసభ్యులకు అందజేశారు. అవనిగడ్డ జనసేన నేతలు ఐదు వేల విలువ చేసే గృహోపకరణ వస్తువులు అందజేశారు. మండల పార్టీ అధ్యక్షులు మర్రే గంగయ్య, బచ్చు వెంటనాథ్, కొండవీటి సునీత, కోట సుబ్బారావు, యర్రంశెట్టి శ్రీదుర్గా, దామోదర్‌రావు, జరుగు లక్ష్మణ, కొల్లి వెంకటేశ్వరరావు, జరుగు పోతురాజు, పోతుల శివ, జరుగు ఆదినారాయణ పాల్గొన్నారు.

అశ్వారావుపాలెం రోడ్ల నిర్మాణానికి నిధులు విడుదల

అవనిగడ్డ రూరల్, అక్టోబరు 27 (ఆంధ్రజ్యోతి) : ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ చొరవతో అశ్వారావుపాలెం సచివాలయం నుంచి మోదుమూడి వెళ్లే అడ్డరోడ్డు వరకు రహదారి నిర్మాణ పనులు శరవేగంగా జరుగుతున్నాయని సర్పంచ్ పంద్రాజు లంకమ్మ ప్రసాద్ తెలిపారు. ఉపాధి హామీ పథకం నిధులు రూ.33 లక్షల నిధులు విడుదలయ్యాయన్నారు. సచివాలయం నుంచి మోదుమూడి అడ్డరోడ్డు వరకు, రాజశేఖరపురం రహదారి నిర్మాణానికి, అవనిగడ్డ కరకట్ట వరకు బీటీ రోడ్డు నిర్మాణానికి రూ.33 లక్షలు మంజూరైనట్లు ఆయన తెలిపారు. భాగంగా తొలి విడతగా బీటి రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభించినట్లు సర్పంచ్ తెలిపారు.

మంగళాపురం జడ్పీ విద్యార్థుల వెతలు

- అసంపూర్తిగా నాడు-నేడు పనులు
- కిటికీలు, దర్వాజాలు బిగించని వైనం


మంగళాపురం జిల్లా పరిషత్ హైస్కూల్ భవనం


కిటికీలు లేని పాఠశాల తరగతి గదులు

ఆంధ్రజ్యోతి - చల్లపల్లి : చల్లపల్లి మండలం మంగళాపురం జడ్పీ హైస్కూల్‌లో రెండేళ్లు దాటినా నాడ-నేడు పథకం పనులు అసంపూర్తిగా ఉన్నాయి. నాడు-నేడు రెండో దశ కింద అదనపు మౌలిక సదుపాయాల కల్పనలో భాగంగా 2022 మే 28వ తేదీన పనులకు శంకుస్థాపన చేశారు. పగిలిపోయి వర్షం కారుతుండటంతో పైకప్పు సిమెంటు రేకులను తొలగించి ఐరన్ రేకులు బిగించారు. సిమెంటు పనులు పూర్తి చేసి తలుపులు, కిటికీలు బిగించలేదు. కాంట్రాక్టరు మెటీరియల్‌ను తీసుకువచ్చి పాఠశాలలో అప్పగించినప్పటికీ బిగించేందుకు మాత్రం రాలేదు. సెంట్రల్ ప్రొక్యూర్‌మెంట్ ద్వారా రాష్ట్రవ్యాప్తంగా జీఐ (గాల్వనైజ్డ్ ఐరన్) విండోస్, డోర్స్ ఏర్పాటుకు నిర్ణయించగా, కాంట్రాక్టర్ ద్వారా మంగళాపురం పాఠశాలకు మెటీరియల్ వచ్చింది. ప్రత్యేకంగా రూపొందించిన హార్డ్‌వేర్‌ను సంబంధిత జీఐ విండోస్, డోర్స్ పను లు చేసే టెక్నీషియన్లు బిగించాల్సి ఉంది. తలుపులు, కిటికీలు లేకపోవటంతో వర్షాలొస్తే విద్యార్థులు ఇబ్బందులు పడాల్సి వస్తుంది. రేకుల షెడ్డు వెనుక ఖాళీ స్థలం కావటంతో ఈదురుగాలులతో కూడిన వర్షాల సమయంలో వర్షపు జల్లులు కిటికీల ఖానాల నుంచి తరగతి గదుల్లోకి పడుతుండటంతో విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారు. వర్షపు జల్లులతో కూర్చునే బల్లలను జరుపుకోవాల్సిన పరిస్థితి ఏర్పడుతుంది. జీఐ విండోస్, డోర్స్ ఏర్పాటుకు రాష్ట్ర వ్యాప్తంగా ఒకే విధానం అమలులో ఉండటంతో కాంట్రాక్టర్ల ద్వారానే పనులు పూర్తిచేయాల్సి ఉంది. గత ప్రభుత్వం నిధుల విడుదలలో చేసిన జాప్యమో, ఇతర కారణాలో తెలియదు కానీ, పనులు పూర్తిచేసేందుకు టెక్నీషియన్లు రావటం లేదు. విద్యాశాఖ ఉన్నతాధికారులు ఈ అంశంపై దృష్టిసారించి అసంపూర్తి పనులను పూర్తిచేసేందుకు కృషిచేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది. పాఠశాల భవనాలకు రంగులు సైతం వేయాల్సి ఉంది.

ఎన్నోసార్లు అధికారుల దృష్టికి తీసుకెళ్లా



నాడు-నేడు పనులు అసంపూర్తిగా జరిగిన విషయాన్ని గతం లో ఎన్నోసార్లు అధికారుల దృష్టికి తీసుకువెళ్లాను. మండల పరిషత్ సమావేశంలోనూ లేవనెత్తాను. కూటమి ప్రభుత్వంలో ఉన్నతాధికారులైనా స్పందించి పనులు పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలి.

-డొక్కు నాగేశ్వరరావు, సర్పంచ్

కాంట్రాక్టు సంస్థే టెక్నీషియన్లను పంపాలి

విండోస్, డోర్స్‌కు మెటీరియల్ సరఫరా చేశారు. బిగించేందుకు టెక్నీషియన్లు రాలేదు. కాంట్రాక్టు సంస్థ వారే వారిని పంపించాల్సి ఉంది. ఈ విషయాన్ని ఉన్నతాధికారులకు తెలియచేశాం.

-అజయ్, ఎస్ఎస్ఏ ఏఈ

ప్రజాసేవే లక్ష్యంగా పనిచేస్తాం


అరిసేపల్లిలో టీడీపీ సభ్యత్వ నమోదులో కాగిత వెంకటేశ్వరరావు, గోపు సత్యనారాయణ తదితరులు

మచిలీపట్నం టౌన్, అక్టోబరు 27 (ఆంధ్రజ్యోతి) : ప్రజాసేవే లక్ష్యంగా పనిచేస్తున్నామని మాజీ ఎంపీపీ కాగిత వెంకటేశ్వరరావు అన్నారు. బందరు మండలం మంగినపూడి, తపసిపూడి, అరిసేపల్లి గ్రామాల్లో టీడీపీ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. కాగిత వెంకటేశ్వరరావు మాట్లాడుతూ, ఎన్టీఆర్ స్థాపించిన టీడీపీలో కష్టపడి పనిచేసిన నాయకులు, కార్యకర్తలకు తగిన గౌరవం లభిస్తుందన్నారు. మాజీ మార్కెట్ యార్డు ఛైర్మన్ గోపు సత్యనారాయణ మాట్లాడుతూ, రూ.100 సభ్యత్వం కట్టిన కార్యకర్తకు పార్టీ రూ.5 లక్షల బీమా సౌకర్యం కల్పించిందన్నారు. టీడీపీ నాయకులు పల్లపాటి సుబ్రహ్మణ్యం, మెండు భానుమూర్తి, శ్రీపతి నాంచారయ్య, అమ్మిరెడ్డి శివయ్య, చండిక పాండురంగారావు, చండిక ఉపేంద్ర, రామధాని వేణు, లంకే హరికృష్ణ, కుంచే నాని, లంకే శేషగిరి, మెండు భానుమూర్తి పాల్గొన్నారు.

లోకేశ్ విదేశీ పర్యటనతో రాష్ట్రాభివృద్ధికి పెట్టుబడులు

మచిలీపట్నం టౌన్, అక్టోబరు 27 (ఆంధ్రజ్యోతి) : రాష్ట్రంలో పరిశ్రమలు నెలకొల్పేందుకు కావలసిన పెట్టుబడులు రాబట్టేందుకు మంత్రి లోకేశ్ విదేశీ పర్యటన దోహదపడుతుందని సీనియర్ టీడీపీ నాయకుడు గొర్రెపాటి గోపీచంద్ అన్నారు. ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడారు. పరిశ్రమలు తీసుకువచ్చేందుకు యువతకు ఐదు లక్షల ఉద్యోగావకాశాలు కల్పించేందుకు పర్యటన దోహదపడుతుందన్నారు.

నెలకుర్రులో రూ. కోటి 52 లక్షలతో రోడ్ల నిర్మాణం



మచిలీపట్నం టౌన్, అక్టోబరు 27 (ఆంధ్రజ్యోతి) : ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ చొరవతో నెలకుర్రులో రోడ్ల నిర్మాణ పనులు శరవేగంగా జరుగుతున్నాయని సర్పంచ్ బొమ్మసాని వెంకటేశ్వరమ్మ తెలిపారు. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం నిధులు రూ.కోటి 52 లక్షలతో రోడ్ల నిర్మాణం పనులు జరుగుతున్నాయన్నారు. జనసేన నాయకులు నరేష్ తదితరులతో కలిసి ఆమె రహదారి నిర్మాణ పనులను పరిశీలించారు.

చిన్నాపురంలో రూ. 2.30 కోట్లతో అభివృద్ధి పనులు


శ్మశాన పనులను పర్యవేక్షిస్తున్న సర్పంచ్ కాగిత గోపాలరావు

మచిలీపట్నం టౌన్, అక్టోబరు 27 (ఆంధ్రజ్యోతి) : బందరు మండలంలో చిన్నాపురం గ్రామంలో రూ. 2 కోట్లతో 30 రోడ్ల పనులు చురుగ్గా సాగుతున్నాయి. ఆదివారం గ్రామంలో శ్మశానాల అభివృద్ధి పనులను గ్రామ సర్పంచ్ కాగిత గోపాలరావు ప్రారంభించారు. గ్రామంలో నాలుగు శ్మశానాలను రూ. 25 లక్షలతో అభివృద్ధి చేస్తున్నామన్నారు. మాజీ ఎంపీపీ కాగిత వెంకటేశ్వరరావు, పరంజ్యోతి తదితరులు పాల్గొన్నారు.

సుభానీకి రాంకీ ఫౌండేషన్ రూ.లక్షన్నర ఆర్థిక సాయం



చల్లపల్లి, అక్టోబరు 27 (ఆంధ్రజ్యోతి) : కిడ్నీ బాధిత అబ్దుల్ సుభానీకి రాంకీ ఫౌండేషన్ లక్షన్నర రూపాయల ఆర్థిక సాయాన్ని అందించింది. రాంకీ ఫౌండేషన్ సీఎస్ఆర్ మేనేజర్, చల్లపల్లి రాజా కళాశాల పూర్వవిద్యార్థి చాట్రగడ్డ మహేంద్ర కోరిక మేరకు ఫౌండేషన్ అధ్యక్షుడు ఎం.వి.రామిరెడ్డి లక్షన్నర మంజూరు చేశారు. పూర్వవిద్యార్థుల అసోసియేషన్ అసోసియేషన్ వ్యవస్థాపకులు టి.సాంబశివరావు, అధ్యక్ష కార్యదర్శులు జి.అశ్వినీకుమార్, బీడీఆర్, ఎన్ఎల్.బ్రహ్మేంద్ర, ఎండిఎకె.జిలానీ, అబ్దుల్ జిలానీ, యండూరి చరణ్ తదితరులు సుభానీకి చెక్కు అందజేశారు.

ఉమ్రా యాత్రికులకు సత్కారం



గూడూరు, అక్టోబరు 27 (ఆంధ్రజ్యోతి) : పినగూడూరులంక నుంచి ఉమ్రా యాత్రకు వెళుతున్న ముస్లింలను ఆదివారం గ్రామస్థులు ఘ నంగా సత్కరించారు. అబ్దుల్ వహీద్, మురాంబి, తాహె రున్నీసా, జాకీరున్నీసా, ఆలీమున్నీసా, తాహెరున్నీసా, గోరాబి, అబ్దుల్ ఖదీర్ ఉమ్రా యాత్రకు వెళ్తుండడంతో సత్కరించారు. గ్రామ ప్రముఖులు మహతాబ్ ఆలం, అబ్దుల్ ఆరీఫ్, అబ్దుల్ సలీం, సాధిఖ్, షహబ్‌బారీ, ముజీబ్, ఇనయతుల్లా, మౌలా, బాసుతుల్లా షరీఫ్ తదితరులు పాల్గొన్నారు.

నాగుల చవితికి పటిష్టమైన ఏర్పాట్లు

మోపిదేవి, అక్టోబరు 27 (ఆంధ్రజ్యోతి): నవంబరు 5వ తేదీన నాగుల చవితి పర్వదినాన్ని పురస్కరించుకుని మోపిదేవి సుబ్రహ్మణ్యేశ్వరస్వామి దేవస్థానంలోపటిష్టమైన ఏర్పాట్లు చేయనున్నట్లు ఈవో దాసరి శ్రీరామ వరప్రసాదరావు విలేకరులకు తెలిపారు. నాగుల చవితి రోజున స్వామివారి దర్శనానికి, పుట్టలో పాలు పోసేందుకు 50 వేల మందికిపైగా భక్త లు విచ్చేస్తారని అంచనా వేసినట్లు తెలిపారు. తెల్లవారుజామున రెండున్నర గంటలకు నాగపుట్ట వద్ద ప్రత్యేక పూజలు 3 గంటల నుంచి భక్తులకు స్వామివారి దర్శనం కల్పించనున్నట్లు తెలిపారు. భక్తుల సౌకర్యార్థం ప్రత్యేకమైన క్యూ లైన్లు ఏర్పాటు చేసి ఉచితంగా పులిహోర, చిన్న పిల్లలకు పాలు అందించనున్నట్లు తెలిపారు.

ఐవీఎం ఆధ్వర్యంలో నిరుపేదలకు సహాయం


సరుకులు, దుప్పట్లను పంపిణీ చేస్తున్న ఐవీఎం ప్రతినిధులు

చల్లపల్లి, అక్టోబరు 27 (ఆంధ్రజ్యోతి) : ఇండియా విలేజ్ మినిస్ట్రీస్ ఆధ్వర్యంలో నిరుపేదలకు ఆదివారం సహాయాన్ని అందజేశారు. వికలాంగులు, వృద్ధులు, వితంతువులకు రూ.1.20 లక్షల విలువైన నిత్యావసర సరుకులు, దుప్పట్లను ఐవీఎం సురేష్ మాతృమూర్తి విజయ చేతుల మీదుగా పంపిణీ చేశారు. పురిటిగడ్డ ఐవీఎం హోంలో జరిగిన కార్యక్రమంలో ఐవీఎం డైరెక్టర్ వేములపల్లి సురేష్ - రోజా దంపతులు, సోఫి తదితరులు పాల్గొన్నారు. 250 మంది నిరుపేదలకు అన్నదానం చేశారు.

వాసవీ సేవా ట్రస్టు స్కాలర్‌షిప్‌ల పంపిణీ



మచిలీపట్నం టౌన్, అక్టోబరు (ఆంధ్రజ్యోతి) : విద్యార్థి సహాయనిధి ట్రస్టు తొమ్మిదో వార్షికోత్సవం సందర్భంగా 250 మంది పేద విద్యార్థులకు రూ.5 లక్షల స్కాలర్‌షిప్‌ను ఆర్టీసీ ఛైర్మన్ కొనకళ్ల నారాయణరావు అందజేశారు. రామ సత్యనారాయణ, బుల్లయ్య, రాచకోటి సుబ్బారావు, నిర్మల, వీరాంజనేయులు, రవి కుమార్, గిరీష్, జల్లూరి గోపీ, సుధీర్, సుబ్బారావు, అన్నం ప్రసాద్, విశాలక్ష్మి, కృష్ణారావు, మల్లిఖార్జున గుప్తా, సురేష్, రేణుకారాణి, శిరీష, రంగనాయకులు, అశోక్, అనూరాధ పాల్గొన్నారు.

సుబ్రహ్మణ్యేశ్వరస్వామికి వెండి నాగపడగ



మోపిదేవి, అక్టోబరు 27 (ఆంధ్రజ్యోతి) : మోపిదేవి వల్లీ దేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వరస్వామికి పెడనకు చెందిన పేరిశెట్టి నిరంజనరావు - అనంతలక్ష్మి దంపతులు 2 కేజీల 110 గ్రాముల వెండి నాగ పడగను సమర్పించారు. ఆలయ ఈవో దాసరి శ్రీరామ వరప్రసాదరావుకు ఆదివారం నాగపడగను అందజేశారు. దాతలు స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేయగా, ఆలయ మర్యాదలతో వారిని సత్కరించారు.

500 మందికి వైద్య పరీక్షలు

చల్లపల్లి, అక్టోబరు 27 (ఆంధ్రజ్యోతి) : క్రాఫ్ట్ కౌన్సిల్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ ఆధ్వర్యంలో రామలింగ చౌడేశ్వరీ కల్యాణమండపంలో ఉచిత మెగా వైద్యశిబిరంలో 500 మందికి వైద్య పరీక్షలు నిర్వహించారు. శిబిరాన్ని క్రాఫ్ట్ కౌన్సిల్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ సహాయ కార్యదర్శి బి.సుజాత, కోశాధికారి డి.శైలజ, సభ్యులు జి.రష్మి, లీలా, ఎస్.పద్మ పర్యవేక్షించారు. శ్రీవిఘ్నేశ్వర వీవర్స్ కోఆపరేటివ్ సొసైటీ అధ్యక్షుడు యడ్ల నారాయణరావు, మేనేజర్ బళ్లా జయప్రకాష్ ఏర్పాట్లు చేశారు. డాక్టర్ వంశీకృష్ణ, డాక్టర్ శ్రీధర్, డాక్టర్ మాధవ్, డాక్టర్ కృష్ణతేజ రెడ్డి, డాక్టర్ శాంతి, డాక్టర్ వెంకటేశ్వర రెడ్డి వైద్య పరీక్షలు చేసి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఎల్‌వి.ప్రసాద్ వైద్యవిజ్ఞాన సంస్థ కో ఆర్డినేటర్ వై.వెంకట్ ఆధ్వర్యంలో 250 మందిని పరీక్షించి 160 మందికి కళ్లజోళ్లు అవసరమని, 52 మందికి ఐఓఎల్ ఆపరేషన్లు అవసరమని గుర్తించారు. స్వామి, నవీన్ తదితరులు సహకారం అందించారు.

కృష్ణారావు కుటుంబానికి మండలి పరామర్శ

ఘంటసాల, అక్టోబరు 27 (ఆంధ్రజ్యోతి) : టీడీపీ నాయకుడు తుమ్మల వెంకట కృష్ణారావు ఇటీవల మృతి చెందగా, ఆయన కుటుంబసభ్యులను ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ ఆదివారం కొడాలిలో పరామర్శించారు. వెంకటకృష్ణారావు చిత్రపటానికి నివాళులర్పించారు. తుమ్మల చౌదరిబాబు, గోగినేని వెంకట కృష్ణయ్య, గుత్తికొండ వరప్రసాద్, తుమ్మల పట్టాభి, తుమ్మల సాయి, మొవ్వ జ్యోతి, శ్రీనివాసరావు పాల్గొన్నారు.

పర్యాటకులకు మెరైన్ పోలీసుల సూచనలు

కోడూరు, అక్టోబరు 27 (ఆంధ్రజ్యోతి) : హంసలదీవి బీచ్ వద్దకు వచ్చే పర్యాటకులు మెరైన్ పోలీసులసూచనలు తప్పనిసరిగా పాటించాలని మెరైన్ సీఐ సురేష్ రెడ్డి తెలిపారు. బీచ్ వద్దకు వచ్చిన పర్యాటకులకు పలు సూచనలు చేశారు. పోలీసు, మెరైన్ సిబ్బంది పాల్గొన్నారు.

వైభవంగా సూర్యదేవుని శాంతి కల్యాణం

అవనిగడ్డ రూరల్, అక్టోబరు 27 (ఆంధ్రజ్యోతి) : వేకనూరు సూర్యనారాయణ స్వామి శాంతి కల్యాణం వైభవంగా నిర్వహించారు. ఆలయ నిర్వాహకుడు తుంగల వీరవసంతరావు - ఇందిరా దంపతులు కల్యాణకర్తలుగా వ్యవహరించగా, అర్చకుడు రాజశేఖర శర్మ కల్యాణం నిర్వహించారు. అనంతరం అన్నసమారాధన నిర్వహించారు.

గురుకులానికి గార్డెనింగ్ పరికరం

అవనిగడ్డ రూరల్, అక్టోబరు 27 (ఆంధ్రజ్యోతి) : పులిగడ్డ గురుకుల విద్యాలయానికి 2010-11 విద్యాసంవత్సరంలో విద్యనభ్యసించిన బచ్చు రామాంజనేయులు ఆధ్వర్యంలో పూర్వ విద్యార్థులు గార్డెనింగ్ చేయటానికి యంత్ర పరికరాన్ని అందజేశారు. రూ.15 వేల విలువైన యంత్ర పరికరాన్ని ప్రిన్సిపాల్ ఎస్‌టి.పి.కుమార్‌కు అందజేశారు. పీఈటీ వీరకుమార్ పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ ఓటుకు అశ్విన్‌కుమార్ దరఖాస్తు

అవనిగడ్డ, అక్టోబరు 27 (ఆంధ్రజ్యోతి) : గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఓటు హక్కు కోసం బుద్ధప్రసాద్ అల్లుడు శీలం అశ్విన్ కుమార్ అవనిగడ్డలో ఏర్పాటు చేసిన సహాయ కేంద్రంలో ఎమ్మెల్సీ ఓటు నమోదు చేసుకున్నారు. టీడీపీ నేతలు కొల్లూరి వెంకటేశ్వరరావు, విశ్వనాథుని మురళీ, బచ్చు రఘునాథ్, కొల్లూరి వాసు, గుడివాక నరహరి, కోట సాయి, కూనపరెడ్డి చంద్రశేఖర్, బండే నాగ వెంకట కనకదుర్గ, జనసేన నేత కృష్ణకుమారి, ఏడుకొండలు పాల్గొన్నారు.

టీడీపీ సభ్యత్వ నమోదు ప్రారంభం

నాగాయలంక, అక్టోబరు 27 (ఆంధ్రజ్యోతి) : భావదేవరపల్లి, సంగేగడ్డ, చోడవరం గ్రామాల్లో ఆదివారం టీడీపీ సభ్యత్వనమోదు కార్యక్రమం జరిగింది. మెండు లక్ష్మణరావు నేతృత్వంలో 150 సభ్యత్వాలు నమోదు చేయించారు.